www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
25.08.2024
సంపుటి:2 సంచిక:309

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## ఫోర్త్ సిటీ వయా ఈస్ట్ సిటీ

..మిగతా 3 లో



## రాగల రెండురోజులు భారీ వర్షాలు

- వాతావరణ కేంద్రం హెచ్చరక

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో రాగల రెండురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగతా జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు

..మిగతా 2 లో



## 2026 కల్లా వామపక్ష తీవ్రవాదం అంతం

- తీవ్రవాదుల చేతిలో 17 వేల మంది బలయ్యారు
- మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం
- కేంద్రహోంమంత్రి అమిత్ షా

..మిగతా 2 లో



హైడ్రా..

# హై ఆపరేషన్

## ఎన్ కన్వెన్షన్ నేలమట్టం

- భారీ ఆపరేషన్ కు తెరలేపిన హైడ్రా
- పెద్దోళ్లకు భారీ హెచ్చరిక
- హైకోర్టు స్టే.. అప్పటికే మొత్తం నేలమట్టం
- రాష్ట్ర వ్యాప్తంగా ఇదే చర్చ
- స్పందించిన నాగార్జున

“ తెలంగాణలో వణుకుపుట్టిస్తున్న హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చివేసింది. భారీ బందోబస్తు మధ్య ఈ ప్రక్రియ చేపడుతోంది. తెల్లవారు జామునే జంబో మెషిన్‌లతో వచ్చి కూల్చివేత ప్రక్రియను పూర్తి చేస్తున్నారు. భారీ పోలీసులు బందోబస్తు మధ్యలో కూల్చివేతలు హైడ్రా చేపట్టింది. తిమ్మిడి కుంటకు సంబంధించిన బఫర్‌లో ఎన్ కన్వెన్షన్ కట్టారని అనేక ఫిర్యాదులు రావడంతో హైడ్రా కూల్చివేస్తోంది. హైదరాబాద్‌లోని మాధాపూర్‌లో ఉందీ ఎన్ కన్వెన్షన్ హాల్. ఇది సినిమా నటుడు నాగార్జునకు చెందింది. చెరువును కబ్జా చేసి దీన్ని నిర్మించారని ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. ఏకంగా మూడు ఎకరాలను తుమ్మిడి కుంట చెరువు కబ్జా ఈ సెంటర్ నిర్మించారని గతంలో చాలా మంది పోరాటాలు కూడా చేశారు. అయితే ఇన్నాళ్లకు అధికారులు చర్యలు తీసుకున్నారు. హైదరాబాద్‌లోనే అత్యంత ఖరీదైన కన్వెన్షన్ సెంటర్స్‌లో ఎన్ కన్వెన్షన్ ఒకటి.

**-విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

దీనిపై రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే ఆరోపణలు ఉన్నాయి. అనేక ఫిర్యాదులు అధికారులకు ఇస్తూ వస్తున్నారు పర్యావరణవేత్తలు. కానీ ఇప్పటి వరకు అవన్నీ బుట్టదాఖలయ్యాయి. ఇప్పుడు హైడ్రా రాకతో చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలను కొనసాగిస్తోంది హైడ్రా. ఎన్ కన్వెన్షన్‌కు వెళ్లే రహదారిని అధికారులు మూసివేశారు. కూల్చివేతకు ముందే యజమానికి హైడ్రా నోటీసులు పంపించింది.

**సినీ పరిశ్రమపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం...**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సినీ రంగ ప్రముఖులను నంది అవార్డులతో ప్రభుత్వం సత్కరించేది. రాష్ట్ర విభజన తర్వాత అటు ఆంధ్రప్రదేశ్ కాని, ఇటు తెలంగాణ కాని ఇలా అవార్డులు ఇవ్వడం మానేసింది. అయితే నంది అవార్డు స్థానంలో ప్రముఖ ప్రజా గాయకుడు గద్దర్ పేరుతో అవార్డులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు సినీ రంగ పెద్దలకు సమాచారం ఇచ్చారు. అయితే దీనిపై వారి నుండి ఎలాంటి స్పందనా రాలేదు. దీంతో గత నెల డాక్టర్ . సి. నారాయరెడ్డి 93వ జయంతి సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగానే తన అసహనం బయట పెట్టారు. అవార్డులు ఇచ్చి సత్కరిస్తామని ప్రభుత్వం చెప్పినా ఏ ఒక్కరూ స్పదించలేదని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా అలా వ్యాఖ్యానించారంటే

..మిగతా 2 లో



## పల్లాపై కేసు

- అనురాగ్ వర్సిటీ అక్రమ నిర్మాణం అంటూ ఫిర్యాదు
- ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలం

..మిగతా 2 లో

## ఎయిమ్స్‌కు హైదరాబాద్‌లో భవనం ఇవ్వండి

- వైద్య విద్యార్థులకు అవసరమైన బోధన శిక్షణ ఉపయోగపడుతుంది
- సీఎంకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రగనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. ఎయిమ్స్ బీబీనగర్ హైదరాబాద్ నగరంలో ఒక అర్బన్ హెల్త్ అండ్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఈ కేంద్రం ద్వారా వైద్య విద్యార్థులకు అవసరమైన బోధన శిక్షణ కార్యక్రమాలను, నగరంలో నివసిస్తున్న ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి వీలుగా ఉంటుందని లేఖలో ఆయన పేర్కొన్నారు. ఎయిమ్స్ బీబీనగర్ ఎక్స్‌టెన్షన్ కోసం హైదరాబాద్ నగరంలో తాత్కాలికంగా ఒక ప్రభుత్వ భవనాన్ని




కేటాయించినట్లయితే, అక్కడ ఎయిమ్స్ బీబీనగర్‌కు అనుబంధంగా అర్బన్ హెల్త్ అండ్

..మిగతా 2 లో

## అంతా రూల్స్ ప్రకారమే..

- నోటీసులు ఇచ్చాకే కూల్చేస్తున్నాం
- ఇంకా చాలా అక్రమాలు బయటపడాల్సి ఉంది
- కబ్జా అయిన చెరువులను కాపాడొద్దా?
- ఎన్ని చెరువులు కబ్జా అయ్యాయో ప్రజలకు చెప్తాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రముఖ టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ తోపాటు ఇతర అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. ఎన్ కన్వెన్షన్ కు నోటీసులు ఇచ్చిన తర్వాతనే కూల్చివేసినట్లు ఆయన చెప్పారు. ఈ వ్యవహారంలో తమ ప్రభుత్వం చట్టబద్ధంగా వ్యవహరించిందని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు. 2014కు ముందు హైదరాబాద్ నగరంలో ఉన్న చెరువులు ఎన్ని.. ఇప్పుడు ఉన్న చెరువులు ఎన్నో చూస్తే ఆక్రమణలు బయటపడతాయన్నారు. రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ మ్యాపులతో అన్ని లెక్కలు బయటపెడతామని డిప్యుటీ సీఎం భట్టి చెప్పారు. కబ్జా అయిన చెరువులను కాపాడవద్దని అంటారా? అని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్ సిటీ అంటేనే లేక్స్ అండ్ రాక్స్. వీటిని కాపాడుకోవాలంటూ పర్యావరణవేత్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు

..మిగతా 2 లో



### 2014లోనే ఎన్ కన్వెన్షన్ కూలగొట్టాలని

## హైకోర్టు ఉత్తర్వులిచ్చింది

- అప్పటి నుంచి కన్వెన్షన్ పై వచ్చిన ఆదాయాన్ని హీరో నుంచి వసూల్ చేయాలి
- పురపాలక మంత్రిగా కేటీఆర్ చేసినన్నీ తప్పులు ఎవరూ చేయలేదు
- హైడ్రా హైకోర్టు గుర్తించిన 2500 చెరువులను కాపాడాలి
- ఎంపీ రఘునందన్‌రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

హైడ్రా కూల్చివేతలపై బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. సినీ హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూలగొట్టాలని 2014లోనే హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన గుర్తుచేశారు. పురపాలక మంత్రిగా కేటీఆర్ చేసినన్నీ తప్పులు ఎవరూ చేయలేదని రఘునందన్‌రావు దుయ్యబట్టారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎన్ కన్వెన్షన్‌ను కూలగొట్టలేదని, చెరువులు ఎక్కడ కబ్జా చేశారో పదేళ్లు అధికారంలో ఉన్న కేటీఆర్‌కు తెలియదా? అని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు వారి బాధ్యతలు మర్చిపోయి మాట్లాడుతున్నారని రఘునందన్‌రావు పేర్కొన్నారు. పార్టీలనే తేడా లేకుండా ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలు కూల్చాలనీ 2010 లోనే హై కోర్టు తీర్పు ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. కొత్తగా రేవంత్ రెడ్డి వచ్చి ఏదో చేసినట్టు ఒక డ్రామా నడిపిస్తున్నారని, రేవంత్ రెడ్డికి, హైడ్రాకు చిత్తశుద్ధి ఉంటే హైకోర్టు గుర్తించిన రెండు వేల ఐదు వందల చెరువులు కాపాడాలని పేర్కొన్నారు. ఇవాళ మీరాళం ట్యాంక్ ఉందా? అని రఘునందన్‌రావు ప్రశ్నించారు. అక్కడి ఎంఐఎం వాళ్లకి, కార్పొరేటర్లకు భయపడి హైడ్రా వెనక్కి తగ్గిందన్నారు.




త్వరలోనే

## ఆర్టీసీలో నియామకాలు

### ఆర్టీసీ ఉద్యోగుల్లో పోటీతత్వం రావాలి

- డ్రైవర్ ఎం సంపత్ కుటుంబానికి రూ.కోటి ప్రమాద బీమా చెక్కు
- బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

..మిగతా 2 లో

## మహిళా కమిషన్ వద్ద ఉద్రిక్తత

- కమిషన్ ఎదుట విచారణకు హాజరైన కేటీఆర్
- కేటీఆర్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ కార్యకర్తల నినాదాలు
- ప్రతిగా బీఆర్ఎస్ నేతల నినాదాలు .. టెన్షన్ వాతావరణం



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మహిళా కమిషన్ విచారణకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. పార్టీ మహిళా నేతలతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్ నుంచి బయల్దేరిన కేటీఆర్.. ట్యాంక్‌బండ్‌లోని బుద్ధభవన్‌లో ఉన్న మహిళా కమిషన్ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే కేటీఆర్‌ను మాత్రమే ఆఫీస్‌లోకి అనుమతించిన పోలీసులు బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు, నాయకులను అడ్డుకున్నారు. దీంతో వారు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే అదే సమయంలో కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు కూడా అక్కడికి చేరుకున్నారు. ఇరు వర్గాలు పోటాపోటీ నినాదాలు చేసుకున్నారు. ఒకరినొకరు తోసుకోవడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి

..మిగతా 2 లో

# హైడ్రా.. హై ఆపరేషన్



**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వ పెద్దల్లో ఎంత కోపం ఉంటే అలా బయటపెట్టి ఉండవచ్చన్న చర్చ అప్పట్లో అటు ప్రభుత్వ వర్గాల్లోను, సినీ రంగంలోను చర్చకు దారి తీసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలతో కలివిడిగా ఉన్న సినీ పెద్దలు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు ఎందుకు దూరంగా ఉంటున్నారన్న చర్చ సాగింది. రేవంత్ రెడ్డి సీఎం కాగానే ఒకరిద్దరు సినీ ప్రముఖులు మర్యాదపూర్వకంగా ఆయన్ను కలిసినా, సినీ రంగం ప్రభుత్వానికి మద్దతుగా నిలబడ్డట్టు కనపడం లేదన్న అసంతృప్తి కాంగ్రెస్ ముఖ్యనేతల్లో గూడు కట్టుకుందన్న చర్చ జరిగింది. అయితే సీఎం రేవంత్ వ్యాఖ్యలతో ప్రముఖ నటుటు మెగాస్టార్ చిరంజీవి స్పందించి గద్దర్ అవార్డుల విషయంలో సినీ నిర్మాతల మండలి, ఫిల్మ్ చాంబర్ చొరవ తీసుకోవాలని ఎక్స్ వేదికగా స్పందించారు. రెండు మూడు రోజుల క్రితమే ప్రభుత్వం ఈ గద్దర్ అవార్డుల కమిటీ విధి విధానాల రూపకల్పనకు ఓ కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా నాటకీయ పరిణామాల మధ్య గద్దర్ అవార్డుల కమిటీ ఏర్పాటయింది. దానికి సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా సినీ రంగంపై అసంతృప్తి వ్యక్తం చేస్తే తప్ప సినీ ప్రముఖులు స్పందించకపోవడం అటు ప్రభుత్వానికి, ఇటు సినీ రంగానికి మధ్య ఉన్న దూరాన్ని సూచిస్తోంది.

**ఎన్ కన్వెన్షన్ కూల్చివేత సినీ పెద్దలకు ఓ హెచ్చరికనా..?**

గత కొద్ది రోజులుగా హైడ్రా అధికారులు చెరువులను ఆక్రమించుకుని నిర్మించుకున్న నిర్మాణాలను కూల్చి వేస్తున్నారు. ఈ ప్రకంపనలు ఇప్పటికే కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ పార్టీల నేతలకు తగిలింది. తమ స్వంత నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తుంటే మంత్రులు మొదలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందిస్తున్నారు. అయితే పోలీసు అధికారి అయిన ఎవీ రంగనాథ్ హైడ్రా కమిషనర్ గా రావడంతో తన స్వంత స్టైల్లో పని చేపట్టారని మొదట్లో అందరూ భావించారు. అయితే ఈ రకం స్టైల్ వర్క్ కు ప్రభుత్వ బాస్ ల నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ రావడంతోనే రంగనాథ్ మరో ఆలోచన లేకుండా రాజకీయ, వ్యాపార, సినీ ప్రముఖులు అని చూడకుండా అక్రమ నిర్మాణాలను కూల్చడమే లక్ష్యంగా సాగుతున్నట్లు చర్చ జరుగుతోంది. చెరువుల పరిరక్షణకు, అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చట్టం రూపొందిస్తుందని, హైడ్రాకు అవసరమైన మానవ వనరులను సమకూర్చనుందని సమాచారం. ఇప్పుడున్న కొద్ది వనరులతోనే ఈ రంగా పని చేస్తే, ప్రభుత్వ సహాయ ,సహకారాలు హైడ్రాకు లభిస్తే చాలా మంది రాజకీయ,సినీ, వ్యాపర రంగంలోని ప్రముఖల అక్రమ నిర్మాణాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం తప్పదని హైడ్రా అధికారులు ఆఫ్ ది రికార్డు చెబుతున్నారు. ఈ క్రమంలో సినీ నటుడు నాగార్జున కు చెందిన ఎన్ కన్వెన్షన్ చెరువు ఆక్రమిత నిర్మాణం పేరుతో కూల్చివయడం చర్చాంశనీయంగా మారింది. ఈ కూల్చివేత ఘటన నిజంగా గత కొద్ది రోజులుగా సాగుతున్న కూల్చివేతల్లో భాగమా, లేక తమ ప్రభుత్వం పట్ల సినీ పెద్దలు చూపుతున్న నిర్లక్ష్య ధోరణికి ఓ హెచ్చరికా అన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్ లో నడుస్తోంది.

**హైడ్రా రాజకీయ ఆయుధమా?**

కేంద్ర ప్రభుత్వం స్టైల్లో చెప్పాలంటే ఈడీ, సీబీఐ, ఐటీ దాడులు ఎలాగో, లోకల్ గా అంటే తెలంగాణ పరిధిలో హైడ్రా కూడా ఓ రాజకీయ ఆయుధంగా మారిందా అన్న కోణంలోను చర్చ సాగుతోంది. ఓ రకంగా చెప్పాలంటే సినీ నటుడు నాగార్జున సినీ రంగంలో చిన్న స్థాయి వ్యక్తి కాదు. తెలుగు చిత్ర పరిశ్రమకు రెండు కళ్లుగా భావించే ఇద్దరిలో ఒకరయిన అక్కినేని నాగేశ్వరరావు కుమారుడు. తర్వాతి తరంలో నలుగురు అగ్ర నటులు ఉంటే అందులో ఒకరు. ఎన్నో హిట్ చిత్రాల హీరో. అన్నపూర్ణ స్టూడియో అధినేత. ఓ సక్సెస్ ఫుల్ నిర్మాత. బిజినెస్ మ్యాన్ ఇలా సినీ రంగంలో ప్రముఖ స్థానం నాగార్జునది. అలాంటి వ్యక్తి నిర్మాణాన్ని కూల్చివేయడం అంటే చిన్న విషయమేని కాదు. ప్రభుత్వ పెద్దల సూచన లేకుండా హైడ్రా ఈ చర్యకు దిగే పరిస్థితి లేదన్న వాదన ఉంది.

ఇదే నిజమైతే మరి కొద్ది మంది సినీ ప్రముఖులకు ఈ హెచ్చరిక సెగ తలనుందా అన్న ఆందోళనలో సినీ వర్గాలు ఉన్నాయి. అయితే ఇది ఎంతవరకు వెళుతుందో తెలియాలంటే కొంత కాలం వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా హైడ్రా నిర్ణయాలు మాత్రం సర్వత్రా సంచలనం కలిగిస్తున్నాయి. హైకోర్టు నుండి స్టే వచ్చేలోపే అలాంటి టైం ఇవ్వకుండా ఎన్ కన్వెన్షన్ కూల్చివేయడం ఇప్పుడు ఆసక్తి కలిగిస్తుంది. తెల్ల వారు జామునే ఈ ఆపరేషన్ స్టార్ట్ చేయడంతో కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునేందుకు సమయం పట్టింది. ఈలోగానే హైడ్రా అధికారులు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ ను నేల మట్టం చేశారు. కోర్టు స్టే ఇచ్చినా అక్కడ భవనం మాత్రం లేదు. కూల్చివేసిన భవన వ్యర్థాలు తప్ప. ఇది పోలీస్ మార్కు వ్యూహాత్మక ఆపరేషన్ గా , ఏవీ రంగనాథ్ తన దైన స్టైల్లో చేసిన ఆపరేషన్ గా చర్చ సాగుతోంది.

**ఏంటీ హైడ్రా?**

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ షార్ట్ కట్ నేమే హైడ్రా. మూడు లక్ష్యాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీన్ని ఏర్పాటు చేశారు. హైదరాబాద్లో ఉన్న చెరువులు, పార్కులు, క్రీడా మైదానాలు, బహిరంగ ప్రదేశాలు, నాలాలు, రోడ్లు, ఫుట్ పాత్లు, ల్యాండ్ పార్సిళ్లు లాంటి ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే ఈ సంస్థ మొదటి టాస్క్. విపత్తులు ఏర్పడిన ప్పుడు వరదలు వచ్చినప్పుడు ప్రజల ప్రాణాలు ఆస్తులు రక్షించడం రెండో పని. నీట మునిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయడం, హైదరాబాద్లో ట్రాఫిక్ నియంత్రణ థర్డ్ టాస్క్.

**సీఎం ఆధ్వర్యంలో హైడ్రా పని**

బృహత్ బాధ్యత ఉన్న 'హైడ్రా'కు సీఎం ఛైర్మన్గా ఉంటారు. ఆయనకు దాదాపు ఇరవై మంది సభ్యులతో పాలకమండలి ఉంటుంది. హైడ్రాకు మెంబర్ సెక్రెటరీగా కమిషనర్ వ్యవహరిస్తారు. ఈ సభ్యుల్లో పురపాలక, రెవెన్యూ మంత్రులతోపాటు 4 జిల్లాల ఇన్ఛార్జి మంత్రులు ఉంటారు. జీహెచ్ఎంసీ మేయర్, చీఫ్ సెక్రటరీ, డీజీపీ, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి, పురపాలక ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమాండ్ కంట్రోల్ సెంటర్ హెడ్, నాలుగు జిల్లాల కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సభ్యులుగా ఉంటారు. పాలకమండలి విధాన నిర్ణయాలు తీసుకోవడం, వాటిపై నిరంతరం రివ్యూ చేస్తుంది. దీనికి రంగనాథ్ అనే పోలీస్ ఆఫీసర్ను కమిషనర్ మెంబర్గా నియమించారు.

**హైడ్రా పరిధి ఇదే**

ఈ హైడ్రా పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లోని చాలా ప్రాంతాలను తీసుకొచ్చారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే జీహెచ్ఎంసీ సహా 27 మున్సిపాల కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, 33 పంచాయతీలను ఈ హైడ్రా పరిధిలోకి తీసుకొచ్చారు. అంటే దాదాపు 2000 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఈ హైడ్రా తన విధులు నిర్వహించనుంది. నాలుగు జిల్లాల యంత్రాంగం, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల, గ్రామ పంచాయతీ అధికారులు, పోలీసు, విద్యుత్, రెవెన్యూ, పురపాలక, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మెట్రోరైల్, ఇలా ఒక టేమిటి దాదాపు ప్రభుత్వం ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి అధికారి వరకు అందర్నీ సమన్వయం చేసుకొని తన సత్తా చూపాల్సిందిగా సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చేశారు.

గత వారం రోజులుగా హైదరాబాద్ హైడ్రా..హైడ్రా అని కలవరిస్తోంది. ఎక్కెడెక్కడి అనుమతి లేని కట్టడాలు అన్నీ వెలికి వస్తున్నాయి. ఒకరిద్దరు కోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చుకున్నారు. ఇలాంటి నేపథ్యంలో తన ఎన్ కన్వెన్షన్ మీద వున్న వివాదాలు తెలిసి కూడా నాగార్జున ఎందుకు ఊరుకున్నారు? స్టే తెచ్చుకోవచ్చు. లేదా తనకు వున్న పరిచయాలను వాడి జాగ్రత్త పడవచ్చు. కానీ ఈ రెండూ ఎందుకు చేయలేదు? సిఎమ్ రేవంత్ రెడ్డి అపోజిషన్ లో వున్నపుడు ఎన్ కన్వెన్షన్ గురించి అసెంబ్లీలో ప్రస్తావించి వున్నారు. అందువల్ల ఇప్పుడు కచ్చితంగా దానికి మద్దతు ఇవ్వలేరు. మరి ఈ సంగతి కూడా నాగ్ అనుకోలేదా? తీరా చేసి, బిల్డింగ్ లు పడగొట్టేసాక, కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. నిజానికి ఎన్ కన్వెన్షన్ బిల్డింగ్ లు అన్నీ శాశ్వత కట్టడాలు కాదు. కొన్ని సెమీ పర్మనెంట్, కొంత పర్మనెంట్ స్ట్రక్చర్లు వున్నాయి. మంచి ఇన్ కమ్ వస్తున్న కన్వెన్షన్ సెంటర్ అది. ప్రభుత్వాలు మారాయి అని తెలుసు. రెండు చోట్లా అనుకూల ప్రభుత్వాలు లేవు అని తెలుసు. అయినా నాగ్ ఎందుకు సైలంట్ గా వుండిపోయారు? అన్నది ప్రశ్న.

**స్పందించిన నాగార్జున**

మరోవైపు, ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై నటుడు నాగార్జున స్పందించారు. హైడ్రా చర్యలు చట్ట విరుద్ధమని.. స్టే ఆర్డర్లు, కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్కు సంబంధించి కూల్చివేతలు చేపట్టడం బాధాకరమని అన్నారు. పూర్తిగా పట్టా భూమిలో ఆ నిర్మాణం ఉందని.. ఒక్క ఇంచ్కూడా చెరువు ప్లాన్కు విరుద్ధంగా లేదన్నారు. 'ఆ భూమి పట్టా భూమి. ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమది. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేసింది. కూల్చివేత తప్పుడు సమాచారంతో చట్ట విరుద్ధంగా జరిగింది. కూల్చివేతకు ముందు మాకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. కేసు కోర్టులో ఉండగా ఇలా చేయడం సరికాదు. నేను చట్టాన్ని గౌరవించే పౌరుడిని. కోర్టు నాకు వ్యతిరేకంగా తీర్పిస్తే నేనే కూల్చివేతలు చేపట్టేవాడిని. తాజా పరిణామాలతో మేం అక్రమాలు చేశామని, తప్పుడు నిర్మాణాలు చేపట్టామని ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉంది. దీనిపై న్యాయస్థానంలో న్యాయం జరుగుతుందని మేం ఆశిస్తున్నాం.' అని ట్వీట్ చేశారు.

# అంతా రూల్స్ ప్రకారమే..

**మొదటిపేజీ తరువాయి**

కూడా చేశారని చెప్పారు. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని డిప్యుటీ సీఎం విక్రమార్క తెలిపారు. చెరువులు ఏవీ ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిందే హైడ్రా అని.. దీన్ని ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చి ఆపై చర్యలు తీసుకొంటున్నారని డిప్యూటీ సీఎం విక్రమార్క వివరించారు. రిమోట్ సెన్సింగ్ సాటిలైట్ ఫొటోలను తీసి, అంతకుముందు ఎన్ని చెరువులు ఉండేవి.. ఇప్పుడు ఎన్ని చెరువులు ఉన్నాయనేది ప్రజల ముందు పెడతామని చెప్పారు డిప్యుటీ సీఎం భట్టి. చట్ట ప్రకారం, చట్టానికి లోబడి మాత్రమే చర్యలు చేపడతున్నామనారు. అన్నీ లెక్కలతో సహా ప్రజల ముందు పెడతామని, ప్రజల ఆస్తులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కాగా, శనివారం ఉదయం నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను హైడ్రా కూల్చివేసిన విషయం తెలిసిందే. తమ్మిడి చెరువును ఆక్రమించి కట్టడంతోనే కూల్చివేశామని హైడ్రా ఇప్పటికే స్పష్టం చేసింది.

# మహిళా కమిషన్ వద్ద ఉద్రిక్తత

**మొదటిపేజీ తరువాయి**

ఏర్పడింది. వారిని అదుపుచేయడానికి పోలీసులు శ్రమించాల్సి వచ్చింది. ఈ క్రమంలో మహిళా కమిషన్ కార్యాలయం వద్ద మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు బైఠాయించారు. మహిళలకు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని గౌరవిస్తూ తాము మహిళా కమిషన్ ముందుకు వస్తే, తమ నాయకురాళ్లపై మహిళా కాంగ్రెస్ నాయకులు దాడి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తమపై జరిగిన దాడి మీద కూడా మహిళా కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా కమిషన్ ఇచ్చిన నోటీసులపై వివరణ ఇచ్చేందుకు హైదరాబాద్లోని బుద్ధభవన్లో మహిళా కమిషన్ కార్యాలయానికి శనివారం వచ్చారు. వివరణ ఇచ్చిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. మహిళ కమిషన్ ఇచ్చిన ఆదేశం మేరకు వ్యక్తిగతంగా కమిషన్ ముందు హాజరయ్యానని కేటీఆర్ తెలిపారు. తాను యథాలాపంగా మాట్లాడిన మాట పట్ల విచారం వ్యక్తం చేశానని కమిషన్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. చట్టాన్ని, మహిళలను గౌరవించే వ్యక్తిగా తాను మాట దొర్లటంపై క్షమాపణ అడిగానని చెప్పారు.



# వృత్తి విద్యా కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు

- సెట్విన్ లో శిక్షణ పొందిన సుమారు 300 మంది విద్యార్థులకు పరీక్షలు
- వచ్చే మంగళవారం నుండి కొత్త బ్యాచ్ ప్రారంభం
- పీర్జాదిగూడ సెట్విన్ ఇంచార్జ్ వనజ.

**మేడిపల్లి,విశాలభారతి:**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో "తెలంగాణ యూత్ సర్వీసెస్" ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెట్విన్ సెంటర్ లో హైదరాబాద్ నగరంలోని వివిధ సెట్విన్ కేంద్రాలలో శిక్షణ పొందిన సుమారు 300 వందల మంది విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలను మున్సిపల్ కమిషనర్ త్రిళేశ్వర్ రావు, సెట్విన్ ఇంచార్జ్ వనజ కలిసి పరిశీలించారు.నేటి ఆధునిక ప్రపంచంతో ప్రతి ఒక్కరూ పోటిపదే విదంగా మెజార్టీ మహిళలు ప్రస్తుతం తమకు ఇష్టమైన రంగాల్లో శిక్షణ పొంది విజయాలను సాదిస్తున్నారని తెలిపారు. నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న మహిళలలకు సెట్విన్ ఓ వారధిలా మారి ఉద్యోగ, ఉపాధి మార్గాల వైపు అడుగులు వేయడం సంతోషంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతీయువకులకు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ పొందటం ద్వారా ఉపాధి అవకాశాలలు సులభతరం అవుతుందన్నారు.ఇక్కడ బ్యూటీషియన్, ప్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్కు, టైలరింగ్,జ్యూట్ బ్యాగులతయారి, ఏసీ, రిఫ్రిజిరేటర్ తదితర 22 కోర్సులలో శిక్షణ తీసుకొని స్వయం ఉపాధి పొందుతున్నారన తెలిపారు. భవిషత్తులో యువతీ యువకులకు మరింత మెరుగైన రంగాలలో శిక్షణ అందించాలనే సంకల్పంతో మరిన్ని కోర్సులు ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇంచార్జ్ వనజ తెలిపారు. వచ్చే మంగళ వారం నుండి కొత్త బ్యాచ్ ప్రారంభం అవుతున్నందున ఆసక్తి కలిగిన వారు పూర్తి వివరాల కోసం 7207816959 నెంబర్కు సంప్రదించగలరు.

# రాగల రెండురోజులు భారీ వర్షాలు

పడే అవకాశం ఉందని పేర్కొంది.ఆదివారం పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశాలున్నాయని అంచనా వేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ వనపర్తి, నారాయణపేటలో పలుచోట్ల గంటకు 3040 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది.

# త్వరలోనే ఆర్టీసీలో నియామకాలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఆర్టీసీ ఉద్యోగుల్లో పోటీతత్వం రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ కళాభవన్లో సంస్థ ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి ప్రభాకర్, సంస్థ ఎండీ వీసీ సజ్జనార్తో పాల్గొన్నారు. ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎం సంపత్ కుటుంబానికి రూ.కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఆ తర్వాత ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో సంస్థకు అదృష్ట లక్ష్మి వచ్చిందన్నారు. కొత్త బస్సులు కొంటున్నామని.. త్వరలోనే నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకాలంలో ముందస్తుగా దృష్టిలో పెట్టుకొని బస్సులు, రెండోసారి నియామకాలు చేపడుతున్నామన్నారు. 259వ రోజు 81 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, రూ.2750 కోట్ల విలువైన ప్రయాణాన్ని తెలంగాణ అక్కాచెల్లెల్లకు అందించామన్నారు. వ్యక్తిగతంగా డ్రైవర్, కండక్టర్, అధికారిగా, మంత్రిగా ఇది సంతృప్తి ఇచ్చే అంశమన్నారు. ఇంటర్నల్ ట్రాన్స్పరెన్సీని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. అత్యున్నంగా పని చేసిన వారికి అవార్డులు ఇస్తూ సన్మానం చేసుకుంటున్నామని.. మిగతా వారికి అవార్డులు పొందాలని పోటీతత్వం రావాలన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్లో ఎలాంటి రిమార్క్ లేని డ్రైవర్లను జోనల్ వారీగా సన్మానం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తరుపున ఆర్థిక పరమైన అంశాలు ఉన్నపటికీ కార్మికుల సంక్షేమం కోసం క్షేత్రస్థాయి నుంచి ఆలోచిస్తున్నామన్నారు. బాండ్స్ రూ.80కోట్ల పెమెంట్స్ జరిగాయని.. రూ.200కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. దానికి నిధులు తీసుకొచి.. చెల్లించే బాధ్యత మాదన్నారు. రాఖీ పండగ రోజున 17 కోట్ల ప్రయాణాలు జరిగాయన్నారు. దాంతో రికార్డు స్థాయిలో రూ.14.90 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రికార్డు స్థాయిలో 64 లక్షల మంది ప్రయాణం చేశారన్నారు. ఇది సిబ్బంది కృషితోనే జరిగిందన్నారు. ఆర్టీసీలో ఉద్యోగి ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే రూ.కోటి బీమా ఇచ్చేలా యూనియన్ బ్యాంక్తో ఎంవోయూ చేసుకున్నామన్నారు.

# 2026 కల్లా వామపక్ష తీవ్రవాదం అంతం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పటివరకు 17 వేలమంది దీనికి బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. ఈ అంశంపై ఛత్తీస్గఢ్ రాజధాని రాయ్పూర్లో శుక్రవారం నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఛత్తీస్గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 200414 వ్యవధితో పోలిస్తే 201424 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోదైనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.

# ఎయిమ్స్కు హైదరాబాద్లో భవనం ఇవ్వండి

**మొదటిపేజీ తరువాయి**

ట్రైనింగ్ సెంటర్ను ఏర్పాటుచేసి, నగరంలో నివసిస్తున్న ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను వెంటనే అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు.

అలాగే నగరం నడిబొడ్డున 2 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించినట్లయితే అర్బన్ హెల్త్ అండ్ ట్రైనింగ్ సెంటర్కు శాశ్వత భవనాన్ని నిర్మాణం చేయడానికి ఎయిమ్స్ బీబీనగర్ సిద్ధంగా ఉందన్నారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ 26 జూలై 2024 న డిప్యూటీ డైరెక్టర్, ఎయిమ్స్ బీబీనగర్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్కు లేఖ రాశారని కిషన్రెడ్డి గుర్తుచేశారు. ఈ విషయంపై సీఎం ప్రత్యేకమైన దృష్టిసారించాలని కోరారు. ఎయిమ్స్ అర్బన్ హెల్త్ అండ్ ట్రైనింగ్ సెంటర్కు శాశ్వత భవన నిర్మాణాన్ని చేపట్టడానికి హైదరాబాద్ నగరంలో ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా 2 ఎకరాల భూమిని ఎయిమ్స్ బీబీనగర్కు కేటాయించాలని పేర్కొన్నారు. అంతవరకూ తాత్కాలికంగా అందుబాటులో ఉన్న ఏదైనా ప్రభుత్వ భవనాన్ని కేటాయించి అర్బన్ హెల్త్ అండ్ ట్రైనింగ్ సెంటర్ సేవలను వెంటనే ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకరించాలని కోరారు.

# పల్లాపై కేసు

**మొదటిపేజీ తరువాయి**

వెంకటాపూర్ రెవెన్యూ పరిధిలోని నాదం చెరువు బఫర్ జోన్లో 1.5ఎకరాల భూమిని ఆక్రమించి అనురాగ్ ఇన్స్టిట్యూషన్స్ సంస్థ అక్రమ నిర్మాణాలు చేపట్టిందంటూ ఇరిగేషన్శాఖ ఏఈ పరమేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో సంస్థ ఛైర్మన్గా ఉన్న రాజేశ్వర్రెడ్డిపై పోచారం ఐటీ కారిడార్ పోలీస్స్టేషన్లో కేసు నమోదైంది. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని అనురాగ్ యూనివర్సిటీపై ఇరిగేషన్ శాఖ పోలీసులకు ఫిర్యాదు చేసింది. చెరువును కబ్జా చేసి బఫర్ జోన్ పరిధిలో భారీ నిర్మాణం చేపట్టారంటూ ఫిర్యాదులో పేర్కొంది. దీంతో అనురాగ్ యూనివర్సిటీ ఛైర్మన్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. ఘట్కేసర్ మండలం వెంకటాపూర్ రెవెన్యూ పరిధిలోని నాదెం చెరువు బఫర్ జోన్లో 1.5 ఎకరాల భూమిని ఆక్రమించి అనురాగ్ ఇన్ స్టిట్యూషన్స్ సంస్థ అక్రమ నిర్మాణాలు చేపట్టిందంటూ ఇరిగేషన్ శాఖ ఏఈ పరమేశ్... పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.




# వృత్తి విద్యా కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు

- సెట్విన్ లో శిక్షణ పొందిన సుమారు 300 మంది విద్యార్థులకు పరీక్షలు
- వచ్చే మంగళవారం నుండి కొత్త బ్యాచ్ ప్రారంభం
- పీర్జాదిగూడ సెట్విన్ ఇంచార్జ్ వనజ.

**మేడిపల్లి,విశాలభారతి:**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో "తెలంగాణ యూత్ సర్వీసెస్" ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెట్విన్ సెంటర్ లో హైదరాబాద్ నగరంలోని వివిధ సెట్విన్ కేంద్రాలలో శిక్షణ పొందిన సుమారు 300 వందల మంది విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలను మున్సిపల్ కమిషనర్ త్రిళేశ్వర్ రావు, సెట్విన్ ఇంచార్జ్ వనజ కలిసి పరిశీలించారు.నేటి ఆధునిక ప్రపంచంతో ప్రతి ఒక్కరూ పోటిపదే విదంగా మెజార్టీ మహిళలు ప్రస్తుతం తమకు ఇష్టమైన రంగాల్లో శిక్షణ పొంది విజయాలను సాదిస్తున్నారని తెలిపారు. నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న మహిళలలకు సెట్విన్ ఓ వారధిలా మారి ఉద్యోగ, ఉపాధి మార్గాల వైపు అడుగులు వేయడం సంతోషంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతీయువకులకు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ పొందటం ద్వారా ఉపాధి అవకాశాలలు సులభతరం అవుతుందన్నారు.ఇక్కడ బ్యూటీషియన్, ప్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్కు, టైలరింగ్,జ్యూట్ బ్యాగులతయారి, ఏసీ, రిఫ్రిజిరేటర్ తదితర 22 కోర్సులలో శిక్షణ తీసుకొని స్వయం ఉపాధి పొందుతున్నారన తెలిపారు. భవిషత్తులో యువతీ యువకులకు మరింత మెరుగైన రంగాలలో శిక్షణ అందించాలనే సంకల్పంతో మరిన్ని కోర్సులు ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇంచార్జ్ వనజ తెలిపారు. వచ్చే మంగళ వారం నుండి కొత్త బ్యాచ్ ప్రారంభం అవుతున్నందున ఆసక్తి కలిగిన వారు పూర్తి వివరాల కోసం 7207816959 నెంబర్కు సంప్రదించగలరు.


# పటాన్ చెరు, దౌల్తాబాద్ రహదారి విస్తరణ చేపట్టాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు
- సిఐటియు ఆధ్వర్యంలో ఇంద్రేశం దర్గా వద్ద సంతకాల సేకరణ

**పటాన్ చెరు,విశాలభారతి:**పటాన్ చెరు నుండి ఇంద్రేశం మీదుగా దౌల్తా బాద్ వెళ్ళే అర్ అండ్ బి రహదారి విస్తరణ చేపట్టాలని, గుంతలు పడిన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ఇంద్రేశం దర్గా వద్ద సిఐటియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంద్రేశం రహదారి పూర్తిగా పెద్ద పెద్ద గుంతలు అయి వాహనదారులు నరకం చూస్తున్నారన్నారు. ఈ ప్రాంతం దినదిన అభివృద్ధి చెందుతున్న దని అన్నారు. ముఖ్యంగా జిఎంఆర్ రహదారి పూర్తిగా గుంతలమయం అయి వాహనాలు ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ముత్తంగి రింగు రోడ్డు నుండి శివనగర్ చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ కోసం 20 కోట్ల రూపాయలు హెచ్ఎండిఎ ప్రతి పాదనలు పంపి, మంజూరు చేసిన రహదారి విస్తరణకు నోచుకోవటం లేదని మండిపడ్డారు. ప్రస్తుతం గుంతలు పూడ్చేందుకు 3 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు పంపిన ఎలాంటి పురోగతి లేకపోవడం దారుణం అన్నారు. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వలన రోడ్డు మీద అనేక ప్రమాదాలు జరుగుతున్న ఇప్పటికే పట్టించుకున్న పాపాల పోవటం లేదని ఆరోపించారు. రహదారి విస్తరణ చెప్పట్టే వరకు పెద్దయెత్తున



ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్ సురేష్ కుమార్, సురేష్, వరప్రసాద్, శ్రీనివాస్, రాములు, రామకృష్ణ, సురేష్, సాగర్, నరేంద్ర, వీరయ్య, శ్రీనివాసరావు, నవీన్ పాల్గొన్నారు.



# చెరువుల సుందరీకరణపై ప్రత్యేక దృష్టి

- బోడుప్పల్ లో పర్యటించిన అధికారులు

**బోడుప్పల్, విశాలభారతి:**బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని పలు చెరువులను అతిత్వరలో సుందరికరణ చేస్తామని హెచ్ ఎండీఎ అధికారులు తెలిపారు. ఈ మేరకు బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి బోడుప్పల్ లోని లు చెరువులను సందర్శించారు. అనంతరం త్వరిత గతిన చెరువుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఎ మేనేజర్, ఏహెచ్ఏండీఎ డీఈ,మున్సిపాల్ డీఈ,డిప్యూటీ,మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,సింగిరెడ్డి పద్మారెడ్డి, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు పులకండ్ల జంగారెడ్డి,కార్పొరేషన్ డీఈఈ,ఏఈఈ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న చెరువులను పూర్తి స్థాయిలో పరిరక్షించేందుకు విశేషంగా కృషి చేస్తున్నామని అందులో భాగంగానే చెరువుల సుందరీకరణపై దృష్టి సారించామని అన్నారు.

# ఫోర్త్ సిటీ వయా ఈస్ట్ సిటీ



### ఈస్ట్ సిటీలో క్రెడాయ్ ప్రాపర్టీ షో

### పెరుగుతున్న రియల్ యాక్టివిటీ, జోరుగా కొత్త ప్రాజెక్టులు

### పెట్టుబడికి కీలకంగా మారుతున్న ఈస్ట్ హైదరాబాద్

**విశాలభారతి, హైదరాబాద్ :**

శరవేగంగా వృద్ధి చెందుతున్న నగరం, కంపెనీల రాక, విపరీతంగా పెరుగుతున్న వాహనాల రద్దీతో కోర్ సిటీలోని ఐటీ కారిడార్ ఇరుకైపోయింది. ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులు కూడా సరిపోని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రియల్ మార్కెట్ కు ప్రధాన కేంద్రంగా ఉన్న ఐటీ కారిడార్, వెస్ట్ జోన్ లో భారీగా ఉన్న ధరలతో ఇప్పుడు మార్కెట్ ట్రెండ్ ఈస్ట్ వైపు మళ్లుతోంది. వెస్ట్రన్ పార్టుతో పోల్చితే తక్కువ ధర, మెరుగైన రోడ్డు, మెట్రో కనెక్టవిటీ, మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు పుష్కళమైన అవకాశాలతోపాటు, కమర్షియల్, రెసిడెన్షియల్ సెగ్మెంట్లకే కాకుండా ఓపెన్ ప్లాటింగ్ క్రయవిక్రయాలకు ఈస్ట్ సిటీ హాట్ కేకులా మారింది. ఇక తాజాగా సీఎం రేవంత్ రెడ్డి ఫోర్త్ సిటీ ప్రకటనతో ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ కు ప్రధాన కేంద్రంగా మారనుంది. ఈ ప్రాంతంలో ఉన్న ఉప్పల్, ఎల్బీనగర్ నుంచి ఆదిభట్ల వరకు విస్తరిస్తున్న పారిశ్రామిక వాతావరణం పెంపొందించేలా ప్రభుత్వం కృషి చేయడంతో పెట్టుబడులకు అత్యంత కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ కేంద్రంగా ఈస్ట్ సిటీ రియల్ ట్రెండ్ ను దృష్టిలోనే పెట్టుకుని క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షోను నిర్వహిస్తోంది. ఈస్ట్ జోన్ మార్కెట్ పై నిర్మాణదారులు, వినియోగదారులే కాకుండా బ్యాంకింగ్ సంస్థలతో ఒకే వేదికపైకి తీసుకువచ్చేలా ఏర్పాటుచేసిన ప్రాపర్టీ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మూడు రోజులపాటు ఈస్ట్ సిటీ కేంద్రంగా జరిగిన ప్రాపర్టీ షో కొనుగోలుదారులకు అనువుగా మారింది. ఈ స్థిరాస్తి ప్రదర్శనలో ఓపెన్ ప్లాటింగ్, కమర్షియల్ స్పేస్ తోపాటు, లగ్జరీ విల్లాలు, అపార్టుమెంటులకు ప్రదర్శించారు.ఈస్ట్ సిటీకి చెందిన బిల్డర్లు, డెవలపర్లు ఎక్కువగా పాల్గొన్నారు. ప్రధానంగా ఉప్పల్, ఎల్బీనగర్, సాగర్ రోడ్డు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, పోచారం, ఘట్ కేసర్, రామోజీ ఫిలిం సిటీ వంటి ఏరియాల్లో నిర్మాణ దశ, రెడీ టూ మూవ్ ప్రాజెక్టులను ఇక్కడ ప్రదర్శించారు.



**పెట్టుబడులకు ఈస్ట్ బెస్ట్..**

వెస్ట్ జోన్ ఏరియాల్లో రియల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్యుడు, మధ్యతరగతికి చెందిన వారు అందుబాటు ధరల్లో ఉండే స్థిరాస్తులను కొనుగోలు చేసే అవకాశమే లేకుండా పోయింది. దీనికితోడు కమర్షియల్ యాక్టివిటీ నానాటికి పెరుగుతుంది. దీంతో ఆ ప్రాంతం మొత్తం తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటుంది. ఈ క్రమంలోనే సిటీకి నలువైపులు ఉన్న ప్రాంతాలు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే వెస్ట్ జోన్ పై పడుతున్న ఒత్తిడిని తగ్గించేలా, ఐటీ, ఇతర పరిశ్రమలను ఈస్ట్ సిటీ వైపు తరలించేలా సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ పాలసీని తీసుకువచ్చారు. దీంతో ఉప్పల్, హబ్సీగూడ నుంచి యాదాద్రివరకు, అదేవిధంగా ఎల్బీ నగర్ నుంచి రామోజీ ఫిలిం సిటీ వరకు, సాగర్ రోడ్డు నుంచి మాల్ వరకు రెసిడెన్షియల్, కమర్షియల్, ఓపెన్ ప్లాటింగ్, లగ్జరీ విల్లాల నిర్మాణం జోరుగా సాగుతుంది. దీనికితోడు సిటీ మిగతా ప్రాంతాల కంటే ధరల్లోనూ 20-30శాతం వ్యత్యాసం అదేవిధంగా ఐటీ కారిడార్ వరకు అందుబాటులోకి వచ్చిన మెట్రో రవాణా సదుపాయంతో ఐటీ ఉద్యోగులు కూడా ఇటువైపు ఉండేందుకు మొగ్గుచూపుతున్నారు. ఇదే ప్రధానమైన అంశాలు కావడంతో స్థిరాస్తి కొనుగోలుదారులకు ఈస్ట్ సిటీ బెస్ట్ ప్లాట్ ఫాం కానుంది.

**అపర్డబుల్ టు హైరైజ్...**

ఈ ప్రాంతంలో ఇటివల కాలంలో కమర్షియల్ యాక్టివిటీ పెరిగింది. దీంతో రెసిడెన్షియల్ సెగ్మంట్ ధరలపై ప్రభావం చూపనుంది. దీనికోసం ఈస్ట్ సిటీ చుట్టూ ఉన్న ప్రాంతాల్లో, ఓఆర్ఆర్ ఆనుకుని ఉన్న ఏరియాల్లో ఓపెన్ ప్లాటింగ్, లగ్జరీ విల్లాల నిర్మాణం జోరుగా సాగుతున్నాయి. అదే సమయంలో ఈస్ట్ సిటీ లోని ఉప్పల్, ఎల్బీనగర్ వంటి ప్రధాన ప్రాంతాల్లో హై రైజ్ నిర్మాణాలు జోరు అందుకున్నాయి. అదే సమయంలో తక్కువ ధరలోనే స్థిరాస్తులను సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. దీంతో రియల్ రంగంలో పెట్టుబడి చేద్దామనుకున్న వారికి అనువైన, తక్కువ ధరల్లో లభించే రియల్ మార్కెట్ ఈస్ట్ జోన్ పరిధిలో విస్తరించింది. బడ్జెట్ లోనే హైరైజ్ అపార్టుమెంట్లు, గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ఇండింపెండెంట్ ఇళ్లు, ఓపెన్ ప్లాట్లను సొంతం చేసుకోవచ్చు.

**పెరుగుతున్న మౌలిక వసతులు...**

ఇప్పటికే సిటీ నుంచి ఎక్కడైన వెళ్లేందుకు అందుబాటులో ఉన్న బస్సు సౌకర్యంతోపాటు, ఐటీ కారిడార్ ను కలుపుతూ తీసుకువచ్చిన మెట్రో రవాణా సదుపాయంతో ఈ ఏరియా స్వరూపమే మారింది. దీనికితోడు పోచారంలో ఏర్పాటు చేసిన ఇన్ఫోసిస్, ఆదిభట్ల టీసీఎస్, ముచ్చెర్లలో నిర్మిస్తున్న ఫోర్త్ సిటీ ఈ ఏరియాకు విపరీతమైన డిమాండ్ తీసుకువస్తుంది. అదేవిధంగా విస్తరిస్తున్న ఐటీ కంపెనీలకు అనుగుణంగా మెరుగైన మౌలిక వసతులు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే ఉప్పల్ నుంచి బోడుప్పల్ వరకు రోడ్ల విస్తరణ, స్కై వే నిర్మాణం జరుగుతుండగా, వరంగల్ హైవే విస్తరణ పనులు ముందుకు సాగుతున్నాయి. ఈస్ట్ సిటీ నుంచి కోర్ సిటీకి అరగంటలోపు చేరుకునేలా రవాణా వ్యవస్థ మెరుగుపడుతుంది. దీంతో వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని క్రెడాయ్ హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో ఈ ప్రాపర్టీ షోను అట్టహాసంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేసింది. అదేవిధంగా రియల్ వ్యాపారానికి ఊతమిచ్చేలా మల్టీఫెక్సులు, షాపింగ్ మాల్స్, ఇంటర్నేషనల్ స్కూళ్లు, కాలేజీలు, హాస్పిటళ్లు, ఎంటర్ టైన్ మెంట్ జోన్లు ఏర్పాటు కానుండగా ఈ ఏరియా మార్కెట్ డిమాండ్ పెరిగేందుకు స్కోప్ ఉంది.



### రియల్ వ్యాపారం వికేంద్రీకరించాలి

హైదరాబాద్ రియల్ మార్కెట్ ను నలుదిశల విస్తరించాలనే ఉద్దేశ్యంతోనే ఈస్ట్ సిటీ ప్రాపర్టీ షో ప్రధాన ఉద్దేశ్యం. ముఖ్యంగా వెస్ట్రన్ ఏరియాలో పెరిగిన రియల్ ధరలతో సామాన్యుడు, మధ్యతరగతికి వారికి అందుబాటులో ఉండే ప్రాజెక్టులను చేరువ చేసేందుకు కృషి చేస్తున్నాం. సిటీ వ్యాప్తంగా ఎక్కువైపోతున్న ట్రాఫిక్, వాహనాల రద్దీ, లీవింగ్ కాస్ట్ భారాన్ని తగ్గించుకోవడానికి ఈస్ట్ సిటీలో ఉన్న ప్రాంతాలకు అనువుగా ఉన్నాయి. లుక్ ఈస్ట్ పాలసీ అమలైతే రియల్ ట్రెండ్ హై రేంజ్ చేరేందుకు అవకాశం ఉంది. అదే సమయంలో, స్టార్ హోటల్లు, కన్వెన్షన్ సెంటర్లు, ఐటీ పార్కులను ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలి. ప్రభుత్వం చొరవ తీసుకొని వాణిజ్య కార్యకలాపాలను ఈ ప్రాంతంలో ప్రోత్సహిస్తే రియల్ ఎస్టేట్ రంగం ఊహించని స్థాయిలో పెరుగుతుంది. సీఎం రేవంత్ సారద్యంలో హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ రంగానికి విశేషంగా పెట్టుబడులు పెరుగుతాయి.

- జైదీప్, ఎలెక్ట్ ప్రెసిడెంట్, క్రెడాయ్ హైదరాబాద్.



### ఐటీ, పరిశ్రమలతోనే రియల్ పెట్టుబడులు

సిటీలో ఇప్పటివరకు క్రెడాయ్ ఎన్నో ప్రాపర్టీ షోలను నిర్వహించింది. ఈ క్రమంలో ఈస్ట్ జోన్ రియల్ మార్కెట్ కు ఊతమిచ్చేలా, పెట్టుబడి అవకాశాలపై అవగాహన పెంచేలా ఈస్ట్ సిటీ కేంద్రంగా రెండోసారి ఈస్ట్ జోన్ పరిధిలో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నాం. అదేవిధంగా సిటీలో రానున్న ఐదేళ్లలో ఈ ఏరియా రియల్ ఎస్టేట్ పరంగా భారీ డిమాండ్ కు అవకాశాలు ఉన్నాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకునే ఈస్ట్ సిటీ ప్రాపర్టీ షోకు సన్నాహాలు చేశాం. రియాల్టీ రంగంలో పెట్టుబడులకు ఐటి ఐటి పారిశ్రామిక రంగాలు కీలకంగా మారుతాయి. పెరుగుతున్న ఉద్యోగ ఉపాధి అవకాశాలతో స్థిరాస్తి రంగంలో కొనుగోళ్లను ఆకర్షిస్తాయి. ఈ ప్రాంతంలోనూ మెరుగైన మౌలిక వసతులు, సోషల్ ఇన్ ఫ్రాతో వెస్ట్ సిటీ తరహాలో కంపెనీలు కార్యకలాపాలను నిర్వహిస్తాయి. సీఎం రేవంత్, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో హైదరాబాద్ కేంద్రంగా పారిశ్రామిక అభివృద్ధి వేగంగా సాగుతుంది. 2050 విజన్ తో చేపడుతున్న పాలసీలు, అభివృద్ధి ప్రణాళికలు, పెట్టుబడులతో ఈ ప్రాంతం మరో బెస్ట్ సిటీ కానుంది.

- రాజశేఖర్ రెడ్డి, ప్రెసిడెంట్, క్రెడాయ్ హైదరాబాద్



### ఈస్ట్ సిటీలో ఐటీ పార్కులు, కన్వెన్షన్ సెంటర్లు

రియల్ ఎస్టేట్ రంగానికి ఊతమిచ్చేలా తెలంగాణ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుంది. ఇందుకు అనుగుణంగా వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలను ఏర్పాటు చేసుకునేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇక వెస్ట్ సిటీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లుగా ఐటి పరిశ్రమ కన్వెన్షన్లు స్టార్ హోటల్ ను కూడా ఈస్ట్ సిటీలో నెలకొల్పేలా సంబంధిత పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతాం. అదేవిధంగా వెస్ట్ సిటీలో ఉన్నట్లుగా భారీ విస్తీర్ణంలో ఐటీ పార్కును నెలకొల్పేందుకు ప్రణాళికలు రూపొందిస్తాం. దీనికి స్టేక్ హోల్డర్లు, ప్రభుత్వ యంత్రాంగంతో సంప్రదింపులు జరిపి సమగ్రమైన నివేదికను రూపొందిస్తాం. దీని ఆధారంగా ప్రణాలికలను పకడ్బందీగా అమలు చేస్తాం. వెస్ట్ సిటీలో కంటే ఎక్కువ విద్యాసంస్థలు కాలేజీలు ఇంటర్నేషనల్ స్కూల్లు ఈ ప్రాంతంలో ఉన్నాయి. వీటికి అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరిచి రియల్ పెట్టుబడులు వచ్చేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. సీఎం దార్శనికతకు అనుగుణంగా ఈస్ట్ సిటీ నుంచి ఫ్యూచర్ సిటీకి దృఢమైన పునాదులు వేస్తాం.

శ్రీధర్ బాబు, ఐటీ శాఖ మంత్రి



# నిబంధనలు అతిక్రమించలేదు... విశ్వసనీయతలో రాజీలేదు

### వాసవి సరోవర్, వాసవి అర్బన్ ప్రాజెక్టులపై తప్పుడు కథనాలు

### వాస్తవాలను తెలిపేందుకు వాసవి గ్రూప్ సిద్ధం

### అన్ని అనుమతులతోనే ప్రాజెక్టుల నిర్మాణం, చెరువుల అభివృద్ధి

**విశాలభారతి, హైదరాబాద్:**

విశ్వసనీయతకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, ఇప్పటివరకు చేపట్టిన ప్రాజెక్టులన్నీ నిబంధనలకు లోబడే నిర్మాణం చేశామని వాసవి గ్రూప్ డైరెక్టర్ అభిషేక్ చందా అన్నారు. నిర్మాణ రంగంలో 30ఏళ్ల సుదీర్ఘ అనుభవంలో వినియోగదారుల నమ్మకం, విశ్వసనీయతను నిలుపుకోవడానికి తామేప్పుడూ కృషి చేశామని ప్రముఖ నిర్మాణ సంస్థ వాసవి గ్రూప్ డైరెక్టర్లు తెలిపారు. ఇటీవల కాలంలో వాసవి గ్రూప్ పై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాలపై వాసవీ గ్రూప్ డైరెక్టర్ అభిషేక్ చందా, ఇతర డైరెక్టర్లతో కలిసి మాట్లాడారు. నిర్మాణ రంగంలో కొనుగోలుదారుల నమ్మకానికి కట్టుబడి ప్రాజెక్టులను చేపట్టమన్నారు. ఇప్పటివరకు 30 రెసిడెన్షియల్, 17 కమర్షియల్, 310 ఎకరాలకు పైగా విల్లా ప్లాట్లను డెవలప్ చేసామన్నారు. వచ్చే ఐదేళ్లలో 50 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రాజెక్టులను వాసవి చేపట్టనుందని స్పష్టం చేశారు. ఇక వాసవి గ్రూప్ చేపట్టిన ప్రాజెక్టులపై సోషల్ మీడియాలో, వార్తా ప్రసారమాధ్యమాల్లో వస్తున్న కథనాలపై స్పందించారు. హైదరాబాద్ నగర జీవనానికి అనుగుణంగా, అత్యున్నత నిర్మాణ ప్రమాణాలతో, చేపట్టిన వాసవి సరోవర్ గురించి తెలిపారు.



కూకట్పల్లిలో మైసమ్మ కుంట సమీపంలో చేపట్టిన సరోవర్ ప్రాజెక్టు నిర్మాణ రంగానికి తలమానికం అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా మైసమ్మ కుంటను సుందరీకరించినట్లుగా తెలిపారు. నగరంలో పర్యావరణ పరిరక్షణ, నగరవాసుల జీవన ప్రమాణాలు పెంచేలా, జీవావరణం పెంపొందించేలా మైసమ్మకుంటను అభివృద్ధి చేశామన్నారు. అదేవిధంగా బాచుపల్లి లో చేపట్టిన వాసవి అర్బన్ ప్రాజెక్టుపై కూడా తప్పుడు కథనాలు ప్రసారం అవుతున్నట్లుగా వెల్లడించారు. సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా కోమటికుంటను దత్తత తీసుకొని సుందరీకరించామని పేర్కొన్నారు. దీనికి ఇరిగేషన్ హెచ్ఎండిఏ విభాగాల అనుమతులు, మార్గదర్శకాలు ఉన్నాయని స్పష్టం చేశారు. జలవనరుల సమీపంలో తాము ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టలేదని, చెరువులను అన్యాక్రాంతం చేయలేదన్నారు. కొనుగోలుదారుల విశ్వాసమే పునాదులుగా నిర్మాణ రంగంలో ఎదిగిన తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు సోషల్ మీడియాలో వచ్చే కథనాలు వీడియోలపై కొనుగోలుదారులకున్న అనుమానాలను నివృత్తి చేసేందుకు తాము పారదర్శకంగా వ్యవహరిస్తామని వివరించారు. ఇక వాసవి గ్రూపు పొందిన విశ్వసనీయతను నిలుపుకునేలా తమ ప్రాజెక్టులకు సంబంధించిన సమగ్రమైన వివరాలను అందిస్తామని స్పష్టం చేశారు.

**తప్పుడు కథనాలపై చర్యలు...**

వాసవి గ్రూప్ చేపట్టిన ప్రాజెక్టులను లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాలపై కఠిన చర్యలు ఉంటాయని ఆ గ్రూప్ వెల్లడించింది. ఇందులో భాగంగా సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానల్ పై తమపై చేసిన ఆరోపణలను కొట్టిపారేసింది. ముఖ్యంగా వాసవి కొనుగోలుదారులను భయాందోళనలకు గురి చేసేలా, వాసవి ప్రతిష్ట దిగజార్చేలా తప్పుడు కథనాలు మానుకోవాలని స్పష్టం చేసింది. ఇప్పటివరకు చేపట్టిన అన్ని ప్రాజెక్టులను నిబంధనలకు అనుగుణంగానే, అన్ని అనుమతులతో నిర్మించి కొనుగోలుదారులకు అందజేసినట్లుగా పేర్కొంది. రెసిడెన్షియల్ కమర్షియల్ విల్లా వంటి వైవిధ్యమైన రియాల్టీ ప్రాజెక్టులతో వాసవి గ్రూప్ 30ఏళ్లుగా ఎంతోమందికి చేరువైందని స్పష్టం చేసింది. ఉద్దేశపూర్వకంగానే తమపై జరుగుతున్న తప్పుడు ప్రచారానికి మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ఇక యూట్యూబ్ ఛానల్ లో ప్రసారమవుతున్న వీడియోలు చూసి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని కస్టమర్లను వాసవి గ్రూప్ కోరింది. కొనుగోలుదారుల కు ఉన్న అనుమానాలను నివృత్తి చేసేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామని, పెట్టుబడుల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరమే లేదని స్పష్టం చేసింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
ఆదివారం,
25.08.2024
హైదరాబాద్




# సామరస్యంగా సీతంపేట డ్రైనేజీ పనులు

- అన్ని విధాలుగా సహకారం అందిస్తున్న ప్రజలు
- పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు

**పినపాక, విశాలభారతి:** ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీ పునర్నిర్మాణ పనులను చేపడుతున్నామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. గతంలో సీతంపేట గ్రామంలోని డ్రైనేజీ సమస్యలతో సతమతమయ్యేదని, పైఅధికారుల ఆదేశాలతో పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శుల సహాయంతో శనివారం నిర్విర్వమంగా జెసిబిల సహాయంతో గత వారం నుండి డ్రైనేజీ పూడికతీత కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు సీతంపేట డ్రైనేజీ మురుగునీరు రోడ్డు మీదికి పారడంతో జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులు ఆదేశాలతో ప్రజల సౌకర్యార్థం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ఆక్రమించడంతో సమస్య ఏర్పడిందన్నారు. డ్రైనేజీ పూడిక వ్యవస్థను పోలీసుల సహకారంతో చేపట్టామని, చిన్న సంఘటనలు తప్ప, పెద్ద ఘర్షణలేమి జరగలేదని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు అందరూ తమ పంచాయతీ పరిధిలో వర్షాకాలం దృష్ట్యా ప్రతిరోజు చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ పనులు చేపట్టాలన్నారు. దోమలు ప్రబలకుండా పాకింగ్ కార్యక్రమం ప్రతి గ్రామ పంచాయతీలో నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు స్వదేశీ ఆగమన శుభాకాంక్షలు

**పాలకుర్తి, విశాలభారతి:** అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని శనివారం రాత్రి హైదరాబాద్ కు చేరుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిరాజా రామ్మోహన్ రెడ్డి దంపతులకు కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఇటీవల తన అత్త, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇటీవల అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అక్కడ పర్యటించిన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డితో కలిసి వారు అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇక ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం తెలిపేందుకు పాలకుర్తి నియోజకవర్గం నుంచి ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపిటీసీలు హైదరాబాద్ కు తరలివెళ్లారు.




# గద్దర్ ఓ యుగకర్త

- ఉస్మానియ యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసీం
- పాలకుర్తిలో గద్దర యాడాది యాది సభ
- ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ఖాసీ, బైరి నరేశ్

**పాలకుర్తి, విశాలభారతి:** గద్దర్ ఓ యుగకర్త అని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసీం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో బహుజన కులాల ఐక్యవేదిక, పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ యాడాది యాది సభ నిర్వహించారు. ఈ సభకు బహుజన కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షత వహించగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి నరేశ్, సీపీఎం (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేశ్ రాజా, ప్రముఖ జర్నలిస్ట్ మార్గం లక్ష్మినారాయణ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఖాసీం మాట్లాడుతూ.. పాల్కురికి సోమనాథుడు, చాకలి ఐలమ్మ వారసత్వానికి కొనసాగింపు గద్దర్ అని అన్నారు. ప్రజల కోసం వారికి అర్థమయ్యే భాషలో పాటలు రచించి పాడి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన గొప్ప విప్లవకారుడు గద్దర్ అని అన్నారు. జీవితాంతం తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజల కోసం కాళ్లకు గజ్జెలు కట్టి తన ఆటపాటలతో సమాజంలో మార్పు తీసుకురావాడానికి పరితపించిన వ్యక్తి గద్దర్ అని అన్నారు. గద్దర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమంతా ఇచ్చే గొప్ప నివాళి అని అన్నారు. బైరి నరేశ్ మాట్లాడుతూ.. ప్రజాకవి గద్దర్ సాంస్కృతిక విప్లవం ద్వారా బహుజన రాజ్యం స్థాపించుటకు కృషి చేశారని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కొరకు తన పాటలతో ప్రజల హృదయాలను గెలుచుకున్నారని తెలిపారు. నేటి పాటలు ప్రజల సమస్యలను కదిలించే విధంగా లేవని అన్నారు. తన కుటుంబంలో కూడా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో పిల్లల వివాహాలు ఇతర కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి గద్దర్ అని అన్నారు. నేటి యువత ప్రత్యామ్నాయ పద్ధతుల వైపు కాకుండా మనువాద భావాలతో కూడిన సనాతన పద్ధతులను అవలంబించడంలో ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ విధానం చాలా విచారకరమని అన్నారు. ప్రజల మధ్య విభజనను తీసుకొచ్చిన సనాతన ధర్మాన్ని నిర్మూలించినప్పుడే సమసమాజం, నవసమాజం సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం గుమ్మడి రాజుల సాంబయ్య మాట్లాడుతూ.. బహుజన కులాల ఐక్యవేదిక, పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గద్దర్ లాంటి మహా వ్యక్తి సంస్మరణ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడుతామని అన్నారు. అదేవిధంగా రిజర్వాయర్ పేరుతో పాలకుర్తి పెద్ద చెరువుకు గండి పెట్టి ఐదేళ్లు దాటుతోందని, కానీ ఇప్పటికీ నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందిపడుతున్నారని అన్నారు. పాలకుర్తి రిజర్వాయర్ పూర్తయ్యే వరకు ఐక్య పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గూడూరు లెనిన్, కార్యదర్శి చెరిపెల్లి అశోక్, గౌరవ అధ్యక్షుడు మాసంపల్లి నాగయ్య, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు కొండపల్లి కుమారస్వామి, కమ్మగాన్ని నాగన్న, కోతి సుధాకర్, బండిపెల్లి మధు, తూటి పరుశరాములు, వాసు, కిరణ్, సంతోష్, తెలంగాణ ఉద్యమకారులు పోలాస సోమయ్య, గుగ్గిళ్ళ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ మహిళా ఉద్యోగినిపై కక్ష సాధింపు

- జిల్లా డోర్నకల్ సీడీపీఓ కార్యాలయంలో వింత

**మహబూబాబాద్, విశాలభారతి:** జిల్లాలోని డోర్నకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ పోస్టు రాజకీయ నాయకుల చేతుల్లో ఆట బొమ్మగా తయారు అయింది. డోర్నకల్ సీడీపీఓ పోస్ట్ ఖాళీగా ఉన్నప్పుడు డి. లక్ష్మి అనే దివ్యంగురాలు అయిన మహిళా అధికారిని ప్రభుత్వం నియమించింది. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆమె పోస్టింగ్ ను నిలిపివేసి బదిలీపై వచ్చిన లక్ష్మి కన్న జూనియర్ ను సీడీపీఓగా నియమించింది. జిల్లా అధికారులు మాత్రం పోస్ట్ అక్కడ ఉంచి డిప్యూటేషన్ ఇచ్చి జిల్లా కార్యాలయంలో ఉంచారు. ప్రస్తుతం అక్కడ ఇంచార్జిగా కొనసాగిన ఎల్లమ్మకు ప్రస్తుతం ప్రమోషన్ వచ్చి మరిపెడ ప్రాజెక్టు కి బదిలీ అయింది. అయినప్పటికీ డోర్నకల్ సీడీపీఓగానే ఉంటానని మంకు పట్టు పడుతుంది. నిన్న జిల్లా అధికారులు డిప్యూటేషన్ రద్దు చేసి డోర్నకల్ సీడీపీఓగా నియమించినప్పటికి, గత సీడీపీఓకు మాత్రం డోర్నకల్ పోస్టు కావాలంటూ అధికార పార్టీ నేతల చుట్టూ తిరుగుతూ స్థానిక ఎమ్మెల్యేను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నట్లు తెలిసింది. ఈ స్వతంత్ర దినోత్సవం రోజున ప్రతిభ పురస్కారం అందుకున్న ఒక దివ్యంగురలైన మహిళా ఉద్యోగిని మహిళా శిశు, దివ్యంగ శాఖనే ఈ వింత పోకడలకు కేరఫ్ అడ్రెస్ అవుతుంది. సాదారణంగా ఉద్యోగుల ఇష్టం మేరకు డిప్యుటేషన్ ఇవ్వటం జరుగుతుంది కాని ఆ అవకాశం కూడా ఈ ఉద్యోగినికి ఇవ్వలేదు. ఇప్పుడు అవకాశం ఉన్న ఆ పోస్టు దక్కకుండా మళ్లి రాజకీయాలు మొదలు పెట్టారు. ఈ సంవత్సరం జూలై 31 వ తేదికి సాదారణ బదిలీలు చేపట్టిన ప్రభుత్వం ఆగస్టు ఒకటవ తేది నుండి డోర్నకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కు సిడిపిఓ లేరు. డి.లక్ష్మి తన డిప్యుటేషన్ రద్దు చేసి తిరిగి తనను తన రెగ్యులర్ స్థానం అయిన డోర్నకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కు సిడిపిఓ గా పంపాలని ఈ నెల మొదటి వారం లో డైరెక్టరేట్ లో అప్పీలు చేసుకోవటం జరిగినది. కాని ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోకపోవటం వల్ల తెలంగాణ ప్రభుత్వంలో దివ్యాంగ ఉద్యోగుల పట్ల ఉన్నతాధికారుల చిత్తశుద్ధి స్పష్టంగా కనిపిస్తుంది.



# బీసీలు రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలి



**అనంతగిరి, విశాలభారతి:** బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బీసీలు రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలని విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు బచ్చురాజ్యం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అనంతగిరిలో జరిగిన బీసీ సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలకు 23 శాతం రిజర్వేషన్లే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అందువల్లనే బీసీలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం వలన అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని అన్నారు బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ రిజర్వేషన్ల కోసం బీసీలు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు కార్పొరేషన్ మంత్రి పదవులతోపాటు బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని మండలానికి ఒక గురుకులం ఏర్పాటు చేయాలని దాంతోపాటు నిరుద్యోగ యువతకు ఉపాదా అవకాశాలను ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన విద్యార్థులు నిరుద్యోగ యువత కోసం ఉద్యోగాల భర్తీ చేయాలన్నారు.



# ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**నూతనకల్, విశాలభారతి:** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికల వేషాధారణలను ధరించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన ప్రదర్శనలు చూపరులను ఎంతగానో అలరించాయి. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల గౌరవ భావాలను పెంపొందించడంతోపాటు, ఆధ్యాత్మిక భావనలను తెలియజేసే దిశగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, బిక్కి రామన్న, మతిన్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉన్నత విద్యలో రాణించాలి

- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్
- ఓయూ లో ఘనంగా తీజ్ ఉత్సహాలు
- భారీగా తరలివచ్చిన గిరిజన విద్యార్థులు

**సికింద్రాబాద్ , విశాలభారతి:** గిరిజన విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ వాటి పరిరక్షణకు కృషి చేస్తూ వాటిని రానున్న భావి తరాలకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ పిలుపునిచ్చారు. యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద శనివారం తొమ్మిది రోజులుగా భక్తి శాతంతో జరుపుకున్న తీజ్ మొలకలను నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ప్రత్యేక పూజలు చేసి, భోగ్ బండర్ పూజ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామ చంద్రు మాట్లాడుతూ. గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో రాణిస్తూ జీవించడంలో స్థిరపడాలని ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం వైరా ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్ మాట్లాడుతూ. ఓయూ ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. మంగు నాయక్ ఆధ్వర్యంలో ఇంత ఘనంగా కోలాహలంగా సాంస్కృతి సంప్రదాయాలు పెద్దపీట వేస్తూ తీర్చు ఉత్సవాలు నిర్వహించడం అదర్శనీయం అన్నారు. గిరిజన విద్యార్థులు తమ మూలాలు మరవకుండా సంస్కృతికి పెద్దపేట వేస్తూ జీవితంలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రొపెసర్స్ , ఉద్యోగులు ,విద్యార్థులు , సంస్కృత కార్యక్రమాల్లో సందడి చేశారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పప్పుల. లక్ష్మీనారాయణ , ఓఎస్డి రెడ్యానాయక్ , ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి మంగు నాయక్ , ప్రధాన కార్యదర్శి ప్రో. శ్రీను నాయక్ , సూర్య ధనుంజయ్, విద్యార్థి నేతలు విజయచరణ్ , రమాదేవి , సుశీల , పద్మ ,డా. బాలు నాయక్ , విద్యార్థి నాయకులు శరత్ నాయక్ , సుబ్బు నాయక్ , అశోక్ నాయక్ ,సంతోష్ , డా.కరాటే రాజు పాల్గొన్నారు.









# సర్కార్ భూములకు రక్షణ కరువు...?

- అసైన్డ్ భూమిలో నుంచి వెంచర్ లోకి రహదారిని పోలిన రోడ్డు
- అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు
- వెలికి తీయాలనీ నేతల డిమాండ్
- కొంతమంది రైతులు వద్ద నుంచి అసైన్డ్ భూమి కొనుగోలు
- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ప్రభుత్వ, అసైన్డ్ భూములలో నుంచి రియల్టర్లు వెంచర్ లోకి రహదారిగా రోడ్లు వేసి దండిగా సొమ్ము చేసుకున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో ప్రభుత్వ భూముల రక్షణకు రెవెన్యూ శాఖ ఎలాంటి చర్యలు తీసుకొకపోవడంతో ప్రభుత్వ భూములు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వ స్థలాలను వెతుక్కోవలసిన దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుండడంతో రెవెన్యూ శాఖ అధికారులు రంగంలోకి దిగాలి కానీ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను అధికారులు సర్వే చేసి ప్రభుత్వ భూములను వెంచర్ నిర్వహకుల చేతుల్లోకి వెళ్లకుండా స్వాధీనం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించేందుకు కేటాయించాలి. కోట్ల విలువైన ప్రభుత్వ భూమి బడా వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూములను సమగ్రంగా సర్వే చేసి, హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలి. అక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలనీ పలువురు పేర్కొంటున్నారు.



# ఆదర్శంగా బిరిశెట్టి గూడెం గ్రామ పంచాయతీ ఉండాలి

■ **అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్న హైకోర్టు లాయర్-చంద్రశేఖర్ ఆజాద్**



**డోర్నకల్, విశాలభారతి:** మండలంలోని బిరిశెట్టి గూడెం గ్రామ అభివృద్ధిలో భాగంగా 680 మంది ఓటర్ ఫోటో గుర్తింపు కార్డులో ఉన్న తప్పులను సవరణ చేయడం మొదటి ఏకైక లక్ష్యమని బిరిశెట్టి గూడెం విలేజ్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ హైకోర్టు న్యాయవాది జెట్టి ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామంలో విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఫోటో గుర్తింపు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, గ్యాస్ కలెక్షన్, కరెంటు బిల్లుతో ఇంటి నెంబర్లు గుర్తింపు కార్డులలో పూర్తి అడ్రస్సు ఒకే విధంగా ఏకీకృతమై ఉండే విధంగా చిరునామాలు సవరణ చేసే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలో ఇంటి నెంబర్ ప్రకారం ఉండే విధంగా విడిసి కృషి చేసిందని తెలియజేసారు. గ్రామ విడీసీ కమిటీ చేపట్టిన కార్యక్రమానికి మండల తహశీల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీలత, ఆర్ ఐ నజీముద్దీన్, రెవెన్యూ సిబ్బంది చాలా సహకరించారని తెలుపుతూ వారిని ఘనంగా సన్మానించారు. దీనివల్ల మా గ్రామంలో 50 శాతం ఓటర్ గుర్తింపు సవరణ జరిగిందని తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ఓటర్ గుర్తింపు కార్డు ఇబ్బందులు లేకుండా సవరించామని అన్నారు. అంతేగాక మా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా యొక్క లక్ష్యమని ఆయన అన్నారు. గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మంచి పేరు తేవడం కోసం కృషి చేస్తున్నామని,అదేవిధంగా మా గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని మండలంలో ని అన్ని గ్రామాలను ఆ దిశగా తీసుకుపోవాలని మా ప్రయత్నం అని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు,డిప్యూటీ తాహ శీల్దార్ శ్రీలత,ఆర్ఐ నజీముద్దీన్, గ్రామ కార్యదర్శి మల్లికార్జున్, కారోబార్ సోమలింగన్న, ఉమ్మగాని శ్రీను,మండల రెవెన్యూ సిబ్బంది, విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఎస్ ఆర్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు

**మునుగోడు విశాల భారతి** మునుగోడు మండల కేంద్రంలో శనివారం ఎస్ఎస్ఆర్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మాదగోని బిక్షం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో శ్రీకృష్ణుడు గోపికమ్మల వేషధారణతో పాఠశాలలో సందడి చేసి విద్యార్థులు ఉట్లు కొట్టడం జరిగింది అని అన్నారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు శ్రీ కృష్ణ జన్మాష్టమి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అనురాధ,ఉపాధ్యాయులు జంగిలి నర్సింహ, సింగం లింగస్వామి, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా కాటమయ్య బోనాలు

**ఆలేరు, విశాలభారతి:** యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో శనివారం కాటమయ్య బోనాలను మహిళలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన కాటమయ్య స్వామి బోనాలను గౌడ సంఘం అధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణ మాసంలో గ్రామంలో గౌడ కులస్తులు కాటమయ్యకు బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా మాసాయిపేటలో మహిళలు బోనం కుండలను నెత్తిన పెట్టుకుని భక్తి గీతాలు ఆలపిస్తూ ప్రధాన వీధుల గుండా మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో పోతరాజులు, శివసత్తుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కంఠమహేశ్వర ఆలయంలో బోనాలను సమర్పించారు. ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, హారతీ, అర్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత బోనం కుండలలో తెచ్చిన నైవేద్యాన్ని కాటమయ్యకు సమర్పించారు. ఈ వేడుకల్లో గౌడ కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.




## రుణమాఫీ పై కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

**నరసింహులపేట, విశాలభారతి:** మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పై రుణమాఫీ రనీ రైతులు దిగులు చెందుద్దని గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ధరణిలో లోటుపాట్ల వలన కొన్ని టెక్నిక్ సమస్యల వల్ల కొంతమందికి రుణమాఫీ రాలేదు ఈ విషయాన్ని కప్పిబుచ్చి బిఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ విషయాన్ని రైతులు గమనించాలని అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వస్తుందని భరోసా ఇచ్చారు స్థానికంగా జరిగిన ఈ సమావేశంలో నరసింహుల పేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్, కాంగ్రెస బ్లాక్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్, సీతారాం నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దాస్రు నాయక్ , అశోక్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.



## ఎమిలీలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**అశ్వాపురం, విశాలభారతి:** మండల కేంద్రంలో గల ఎమిలీ పబ్లిక్ స్కూల్లో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణ,గోపికల వేషధారణలో వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ములకలపల్లి గోపీనాథ్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తూ మన పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం సంతోషకరమైన విషయం అని, కృష్ణుడు,గోపికల వేషధారణలో వచ్చిన విద్యార్థులను మెచ్చుకుని,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉట్టికొట్టే వేడుకలను ఘనంగా నిర్వహించి విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**నడిగూడెం, విశాలభారతి:** శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శనివారం నిర్వహించిన ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఆకట్టుకున్నాయి. చిన్నారులైన విద్యార్థులు చిన్ని కృష్ణుడు గోపిక వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా గోపికలతో చిన్ని కృష్ణులు కలిసి నృత్యం చేశారు గోపికలతో చిన్నికృష్ణులు ఉట్టి కొట్టే సన్నివేశం ఆకట్టుకుంది పాఠశాల ప్రిన్సిపాల్ బు స్సా సులోచన ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పండుగలు సంస్కృతి సాంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించా మన్నారు 100 మందికి పైగా విద్యార్థులు గోపిక కృష్ణవేషదారనలో పాల్గొన్నారు. ప్రత్యేక ఆకర్షణ గా నిలిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మహేష్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య సైదులు హర్ష రాంబాబు లక్ష్మీ మల్లిక రమ్య కరుణ రజియా జ్యోతి విమల కుమారి దీన వైదేహి పాల్గొన్నారు.



## ఎమ్మార్పీ దరకే యూరియా విక్రయించాలి

■ **కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు**

**నడిగూడెం, విశాలభారతి:** రైతులకు యూరియాను డీలర్లు ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని కోదాడ వ్యవసాయ సహాయ సంచలకులు డి ఎల్లయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతు రుణమాఫీ పై నిర్వహిస్తున్న గ్రీవెన్స్ సెల్ లో అందిన ఫిర్యాదులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతు వేదిక వద్ద రైతుల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని డీలర్ల యూరియాను పక్క జిల్లాల తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ దేవప్రసాద్, ఏఈవోలు పిచ్చయ్య, ముప్పయ్య, మౌనిక రేణుక, మండల రైతులు డీలర్ లు పాల్గొన్నారు.

## రెస్టారెంట్లలో పౌరసరఫరా శాఖ అధికారి తనిఖీ



**మణుగూరు, విశాలభారతి:** పేదలకు అందించాల్సిన సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు పక్కదారి పడుతున్నాయని గత కొన్ని రోజుల నుంచి పత్రిక కథనాలు ప్రచురిస్తున్న విషయం వతెలిసిందే. పత్రికా కథనాలకి స్పందించిన పౌరసరపర అధికారి శనివారం స్థానిక రెస్టారెంట్లో తనిఖీలు నిర్వహించారు. రెస్టారెంట్లు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని యజమానులను హెచ్చరించారు. ఇదంతా బాగానే ఉన్నా తనిఖీలు చేసినట్టు పై స్థాయి అధికారులకు సమాజానికి తెలియడం కోసం వచ్చిన అధికారి తనకు అనుగుణంగా ఉన్న కొందరు వ్యక్తులను వెంటబెట్టుకొని తిప్పుతూ వారితో ఫోటోలు తీయించుకుని తనిఖీలు చేసినట్టు సోషల్ మీడియాలో షేర్ చేయడమే తప్ప మరొకటి లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.



## సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగ పరుచుకోవాలి

**జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలమల్లు యాదవ్**

**మరిపెడ, విశాలభారతి:** బురహాన్ పురం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దబోయిన ఐలమల్లు యాదవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను భూమ లక్ష్మి, బానోత్ బేబీ, లకు పంపిణీ చేశారు. ఐలమల్లు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు ఒక వరం పేద ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు నరేష్ నాయక్ ,కాంగ్రెస్ నాయకులు ఆబోతు వెంకన్న యాదవ్, భానోత్ నాగ, భూమ వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## వాహన, పంట రుణాలపై అవగాహన

■ **ఎస్బిఐ మేనేజర్ అనిల్ కుమార్**

**కరకగూడెం, విశాలభారతి:** మండల పరిధిలో గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో భారతీయ స్టేట్ బ్యాంకు ఏడుళ్ళ బయ్యారం శాఖ ఆధ్వర్యంలో శనివారం మేనేజర్ అనిల్ కుమార్ అధ్యక్షతన కొత్త పంట రుణాలు, రెన్యువల్ క్యాంపు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా కరకగూడెం మండల పరిధిలోని రైతులు ఇబ్బంది పడకుండా ఉండడం కోసం ఈ క్యాంపు ఏర్పాటు చేశామని మేనేజర్ అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్బిఐ ఖాతా కలిగి ఉన్నవారికి అనేక సదుపాయాలు కల్పిస్తున్నామని వాహనాల లోన్లు, ఇంటి నిర్మాణానికి లోన్లు, తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నామని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన 20 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే 2 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా పొందచ్చని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన వార్షిక ప్రీమియం 436 రూపాయలు చెల్లిస్తే 2 లక్షల రూపాయల జీవిత బీమా లభిస్తుంది అని 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వరకు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏడుళ్ళ బయ్యారం శాఖ వారి సౌజన్యంతో 3 ట్రాక్టర్లు,2 కార్లు అందజేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఆర్ఎం సత్యనారాయణ, ఫీల్డ్ ఆఫీసర్, రైతులు వివిధ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు కృషి చేయాలి

■ **టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు**

**అనంతగిరి, విశాలభారతి:** ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు కృషి చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం అనంతగిరి మండలంలోని వాయిలసింగవరం, త్రిపురవరం పోలవరం అనంతగిరి శాంతినగర్ గొండ్రేలా తదితర గ్రామాల్లో యుటిఎఫ్ సభ్యత్వ నమోదును నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న డిఏ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. పాఠశాలల్లో స్కావెంజర్ల నియామకం చేపట్టాలన్నారు. ఎస్ టి ఓ కార్యాలయాల్లో పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షులు మండవ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు సీనియర్ నాయకులు భవ సింగ్,నందా,బాబు, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగస్తులను తక్షణమే బదిలీ చేయాలి

**భద్రాచలం, విశాలభారతి:** ఐటిడిఏ కార్యాలయంలో ఉద్యోగస్తులు మూడు సంవత్సరాలు పైబడి పనిచేస్తున్నారని వారిని తక్షణమే బదిలీ చేయాలని ఆదివాసి సంఘాల జేఏసీ మేము రాండం అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ కు విచ్చేసిన ట్రైబల్ ట్రైకర్ చైర్మన్ కు ఆదివాసి సంఘాల జేఏసీ చైర్మన్ తో మాట్లాడుతూ భద్రాచలం ఐటీడీఏలో ఉద్యోగస్తులు మూడు సంవత్సరాల పైబడి ఉద్యోగాలు చేస్తున్నారని దానివలన అనేక అక్రమాలకు అన్యాయాలకు ఆదివాసీలు గురవుతున్నారు అని లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా నిర్వహించటం లేదని వారు అన్నారు. అలాగే నిధులు గోల్మాల్ అవుతున్నాయని వాటిని పట్టించుకునే నాధుడే లేడని వారు ఆవేదన చెందారు. సుదీర్ఘంగా ఐటిడిఏ కార్యాలయంలో ఉద్యోగాలు చేయటం వలన పనులు నత్త నడకన సాగుతున్నాయని గిరిజనులకు అభివృద్ధి అందని ద్రాక్షగా మారిందని వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వారు పేర్కొన్నారు. నిధులు సక్రమంగా వినియోగించడం లేదని వారు ఆరోపించారు. తక్షణమే మూడు సంవత్సరాల పైబడిన సుదీర్ఘంగా పనిచేస్తున్న ఉద్యోగస్తులను తక్షణమే బదిలీ చేయాలని వారు చేసిన అక్రమ లబ్ధిదారుల ఎంపిక నిధుల గోల్మాల్ వంటి వాటిపైన న్యాయ విచారణ చేపట్టాలని తక్షణమే ప్రక్షాళన చేసి ఐటిడిఏ లో నూతన ఉద్యోగస్తులను నియమించాలని వారు డిమాండ్ చేశారు. ట్రైబల్ ట్రైకర్ చైర్మన్కు మెమోరాండం అందజేసిన వారిలో ఆదివాసి జేఏసీ నాయకులతో ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళ రాష్ట్ర అధ్యక్షులు కుంజ రమాదేవి, తెల్లం నరేష్, అబ్బా వేణు, సోడే చలపతి, శీలం దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## గుండా రాజకియాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

■ **రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు పేరుమల్ల సతీష్**

**పాలకీడు, విశాలభారతి:** శాంతియుతంగా ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ గూండాలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అని రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు పేరుమల్ల సతీష్ మండిపడ్డారు. పాలకీడు మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రోజు రోజుకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అరాచకాలు పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలో సృష్టిస్తున్నారు కాంగ్రెస్ కార్యకర్తలు దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము. ముందు ముందు కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు చేస్తున్న అరాచకాలకి తప్పకుండా పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తది. రాష్ట్రంలో రోజురోజుకు శాంతి భద్రతలు అదుపుతప్పి పోతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే మా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల బలమేందో కూడా చూపేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సిద్ధు, నాగేశ్వరరావు, రవీందర్ నాయుడు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు

**పినపాక, విశాలభారతి:** ఎస్పి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు మండలాల్లో పోలీసులు శనివారం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. గంజాయి, నాటుసారా, మద్యం వంటి అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రోడ్డు మార్గాలు, ముఖ్యమైన కూడళ్లలో వాహనాలు తనిఖీలు చేస్తూ రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఏడుల్ల బయ్యారం, జానంపేట లో ఎస్ఐ.రాజ్ కుమార్ తన సిబ్బందితో హెల్మెట్ ధారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## విస్డం స్కూల్లో ఆకట్టుకున్న ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు


- **ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**చిగురుమామిడి, విశాల భారతి** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని విస్డం స్కూల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలను పాఠశాల యజమాన్యం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నెల్లి శ్రీనివాస్, కరస్పాండెంట్ కంది సంధ్యలు మాట్లాడుతూ హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగలలో శ్రీకృష్ణ జన్మాష్టమి పండగ ఒకటి అని, అలాంటి కృష్ణాష్టమిని వేడుకలను విస్డం స్కూల్లో ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. బాల బాలికలు శ్రీ కృష్ణుడు,గోపికల వేషధారణతో పాఠశాలలో సందడి చేసి విద్యార్థులు తల్లిదండ్రులను గ్రామస్తులు ఎంతగానో ఆకట్టుకున్నారు.vరాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలం పిఎసిఎస్ చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి నూతన గృహప్రవేశం హన్మకొండలో చేయగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారి వెంట జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలం, చిన్న మడూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ సుజాతమల్లిఖార్జున్ దంపతుల కుమారుడి వివాహం భువనగిరిలోని సాయి కన్వెన్షన్ లో జరుగగా ఆ వివాహ వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట దేవరప్పుల మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులున్నారు.



## సమాజంలో ప్రతి పౌరుడు సత్ప్రవర్తనతో జీవించాలి

**సూర్యాపేట, విశాల భారతి** నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో జీవించాలని సూర్యాపేట డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి పి .శ్రీవాణి ఉద్భోధించారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేసి ఖైదీలతో వ్యక్తిగతంగా మాట్లాడారు. కక్షలు, కార్పన్యాలు, అనాలోచిత కోపాల వల్ల జీవితాలు, కుటుంబాలు వీధిన పడతాయని, ఎవరు కూడా ఆవేశపూరితంగా ఏ చర్యకు పాల్పడకూడదని సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీవాణి విజ్ఞప్తి చేశారు. ఏ వ్యక్తి అయినా నేరానికి పాల్పడితే వారి కుటుంబం సమాజంలో చెడుముద్రను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.ఈ సందర్భంగా సబ్ జైల్లో ఉన్న 32 మంది అండర్ ట్రయల్ ఖైదీలతో మాట్లాడారు. ఆలోచన లేకుండా ఆవేశంతో నేరాలకు పాల్పడి జైలు పాలు కావడం వల్ల సమాజంలో తలవంపులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ప్రతి వ్యక్తి సత్ప్రవర్తన కలిగి జీవించాలని అప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని ఈ సందర్భంగా డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ శ్రీవాణి శుభోదించారు. ఈ సందర్భంగా సబ్ జైల్లో ఖైదీల కోసం ఏర్పాటుచేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేసి పదార్థాలను పరిశీలించారు. న్యాయవాదులను పెట్టుకునే స్తోమత లేని ముద్దాయిలకు ప్రభుత్వం ఉచితంగా న్యాయవాదులను నియమిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కోర్టు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వసంత సత్యనారాయణ పిళ్లై యాదవ్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకట్ రత్నం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వాణి పెండెం, సీనియర్ న్యాయవాదులు పోలెబోయిన నరసయ్య యాదవ్, గూడూరు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు ల్యాప్ ట్యాప్, ఎల్ఈడి టీవి పంపిణీ

**బాల్కొండ, విశాల భారతి** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం గోనుగొప్పుల ప్రాథమిక పాఠశాలకు చెరుకుపల్లి వంశస్తులైనటువంటి చెరుకుపల్లి రవీందర్ రెడ్డి(రిటైర్డ్ ఎ.యస్.పి), విజేందర్ రెడ్డి వారి కుమారులు రూ.50వేలతో ఒక ల్యాప్ ట్యాప్, ఎల్ఈడి టీవిని వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, సిబ్బంది వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీడిసి అధ్యక్షులు వంజారి శంకర్,భోజ గౌడ్, భూమేశ్వర్, చరణ్ గౌడ్,వీడిసి సభ్యులు, గ్రామస్తులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు ఇచ్చే అంతిమ తీర్పే.. భూ హక్కు చట్టానికి పటిష్ట



**వనపర్తి, విశాల భారతి::** తెలంగాణ భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టం 2024 లో చేయాల్సిన మార్పు చేర్పుల పై ప్రజలు ఇచ్చే సలహాలు సూచనలు అన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐ.డి. ఒ.సి) సమావేశ మందిరంలో కొత్త (ఆర్. ఒ.ఆర్ బిల్లు 2024) తెలంగాణ భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టం 2024 పై సలహాలు సూచనలు చేసేందుకు న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ భూహక్కుల రికార్డు ముసాయిదా చట్టం 2024 లో పొందుపరచిన అంశాలు ఏంటి, ధరణి పోర్టల్ లో ఉన్న అంశాలు ఏంటి, 2020 లో తెచ్చిన ధరణి చట్టాన్ని మార్చి కొత్తగా చట్టం చేయాల్సినవవసరం ఏమొచ్చింది అనే అంశాలను నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భువని సునీల్ కూలంకషంగా విడమరచి వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సునీల్ మాట్లాడుతూ 1936 నుండి ఇప్పటి వరకు (6) భూ చట్టాలను తీసుకురావడం జరిగిందని, 2020 లో తెచ్చిన ధరణి చట్టం ద్వారా చాలా సమస్యలు వచ్చి పడ్డాయని అన్నారు. అన్ని సమస్యలకూ ట్రిబ్యునల్ ను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అందుకే ధరణి చట్టంలో మార్పులు చేస్తూ కొత్త చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. 2024 చట్టం ద్వారా వ్యవసాయ భూమితో పాటు వ్యవసాయేతర భూమికి సైతం హక్కుల రికార్డు అందజేసే వీలు కల్పించిందన్నారు. (20) సెక్షన్ లలో రూపొందించిన కొత్త చట్టం పాత చట్టాల్లో ఉన్న మంచి విషయాలను ప్రాతిపదికగా చేసుకొని భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విధంగా చట్టం రూపొందించడం జరిగిందన్నారు. ధరణి సవరణకు సైతం ఈ చట్టంలో అవకాశం కల్పిస్తుందన్నారు. సెక్షన్ 4 ప్రకారం పార్ట్ బి లో ఉన్న వాటిని సైతం మార్పులు చేసుకోవచ్చని చెప్పారు. మ్యూటేశ్ విషయంలో 18 రకాలుగా భూ బదలాయింపు జరిగేందుకు అవకాశం ఉందని మ్యూటేశన్ సమయంలో రెవెన్యూ అధికారుల ద్వారా విచారణ చేసి గడువులోగా మ్యూటేశన్ చేయడం కొత్త చట్టంలో నిర్దేశించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ చట్టంలో ఇంకా మెరుగైన విషయాలు చేర్చడానికి, అత్యధిక ప్రజలకు ఉపయోగపడే అంశాల పై సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా సదస్సుకు విచ్చేసిన ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, రెవెన్యూ, ఉపాధ్యాయ ఉద్యోగులను రిటైర్డు ఉద్యోగులను కోరారు. చాల మంది తమ అభిప్రాయాలను తెలియపరుస్తూ సూచనలు చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి మాట్లాడుతూ.. ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రజలకు మేలు కలిగే విధంగా కొత్త భూహక్కుల చట్టం తీసుకురావడం జరుగుతుందన్నారు. భూ రికార్డుల విషయంలో అధికారులు తప్పులు చేయవద్దని సూచించారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కొంత మంది స్వలాభం కోసం ధరణి చట్టాన్ని తీసుకువచ్చారని, ధరణి వల్ల అన్నదమ్ముల మధ్య పంచాయతీలు ఏర్పడ్డాయని అన్నారు. ధరణి వల్ల దాదాపు 20 లక్షల పట్టా భూములు ప్రోహిబిటెడ్ జాబితాలో చేరాయని వాపోయారు. కొత్త చట్టంలో ఏమైనా మార్పులు చేర్పులకు సలహాలు ఇస్తే ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని శాసనసభ్యులు తెలిపారు. మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. ధరణిలో చిన్న తప్పు జరిగితే సరి చేసుకోడానికి వీలు లేకుండేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ చట్టం తీసుకువచ్చిన ముందుగా ప్రజాభిప్రాయ సేకరణ చేసి తర్వాత చట్టం రూపొందిస్తుందన్నారు. దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. చట్టాలను రూపొందించడంలోప్రజా ప్రభుత్వం ప్రజలను భాగస్వాములను చేస్తుందన్నారు. ధరణి పోర్టల్ ఏజెన్సీల అవగాహన లోపం వల్ల పట్టా భూములు ప్రొహిబిటెడ్ జాబితాలో చేరిందని అన్నారు. దొరల భూమిని కాపాడుకోవడానికి చేసిందే ధరణి చట్టం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ చైర్ పర్సన్ పి మహేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మదనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, సి. సెక్షన్ సుపరిన్డెంట్ కిషన్ నాయక్, ప్రజాప్రతినిధులు, బార్ కౌన్సిల్ సభ్యులు, సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ రికవరీ యాక్ట్ పై దిశా నిర్దేశం

- **తాసిల్దార్లకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి, విశాల భారతి::** తాసిల్దారులు రెవెన్యూ రికవరీ యాక్ట్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహసిల్దారులకు రెవెన్యూ రికవరీ యాక్ట్ స్పెషల్ సమ్మరీ రివిజన్ పై దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తాన్ని ఎవరైనా సకాలంలో చెల్లించని పక్షంలో రెవెన్యూ రికవరీ యాక్టు ద్వారా సదరు వ్యక్తి నుండి రికవరీ చేసే బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉంటుందన్నారు. ఈ యాక్టివ్ ప్రకారం మొదటగా మొండిబకాయలు ఉన్న వ్యక్తికి ఫారంI ద్వారా నోటీసు జారించేయడం జరుగుతుందని 15 రోజుల్లోగా ప్రభుత్వానికి కట్టాల్సిన మొత్తాన్ని చెల్లించాల్సిందిగా ఈ నోటీసు ద్వారా జారీ చేయడం జరుగుతుందన్నారు. అయినప్పటికీ చెల్లించని పక్షంలో ఫారం 2 జారీ చేసి నోటీసు అనంతరం సదరు వ్యక్తి చరాస్తిని జప్తు చేసుకోవడం జరుగుతుందన్నారు. అయినప్పటికీ చెల్లించి తన చరాస్థిని తీసుకువెళ్లిని పక్షంలో ఫారం 3 జారీ చేసి చారాస్తిని వేలం వేసి ప్రభుత్వానికి రావాల్సిన మొత్తాన్ని రాబట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ రికవరీ యాక్టు అమలు చేసేటప్పుడు తగు రీతిలో పంచనామా చేయడం, నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. అనంతరం స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఎలక్టర్ల మార్పులు చేర్పులు కొత్త ఓటర్ల వివరాలు సేకరించాలని అదేవిధంగా రికార్డులు సరిగ్గా నిర్వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. స్పెషల్ సెమ్మరి డివిజన్లో కొత్త పోలింగ్ స్టేషన్లో ప్రతిపాదనలు రేషనలైజేషన్ ప్రతిపాదనలు చేయాలని తెలియజేశారు. మండల స్థాయిలో ప్రజాప్రతినిధులతో సమావేశము ఏర్పాటు చేసి స్పెషల్ సమ్మరీ రివిజన్ పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్, ఆర్డీవో పద్మావతి, తహ:సిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప మనసు చాటుకున్న ముత్యాల సునీల్ కుమార్

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన పొన్నాల గంగు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ వేంటనే ఆమె వైద్య ఖర్చుల కోసం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. శనివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆ ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడి బూరెడ్డి సంతోష్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కోరాడి రాజు,కొరాడి లింబాద్రీ,మురారి, రాంరెడ్డి,బసిర్ రాజు, పల్లె లింబన్న,అభి రెడ్డి,చిన్న గంగన్న, గంగారెడ్డి,తెడ్డు అశోక్,నంగి రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతీ దుకాణానికి సీసీటివి కెమెరాలను అమర్చాలి

**దేవరుప్పల మండల ఎస్సై సృజన్ కుమార్**



**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండల కేంద్రంలోని రహదారి చౌరస్తా ప్రాంగణంలో ఉన్న వ్యాపార సంస్థల నిర్వాహకుల వద్దకు వెళ్ళి దొంగతనాల నియంత్రణకు తమ సంస్థల వద్ద సీసీటివి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని దేవరుప్పుల మండల ఎస్సై సృజన్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దేవరుప్పుల మండలంలో రాత్రుళ్లు దొంగతనాలు జరుగుతున్నాయని, అందులో భాగంగానే బట్టల షాపులు, జ్యూయలరీ షాపులు, ఫర్టిలైజర్ షాపులు,మెడికల్ షాపులు, ఫంక్షన్ హాల్స్, ఇతర వ్యాపార సంస్థల వద్ద షాపు లోపల, బయట రోడ్డు కనిపించే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, దీని వల్ల అగంతకులు రెక్కీ నిర్వహిస్తే గుర్తించి దొంగలను త్వరగా గుర్తించవచ్చునని, అందుకని దుకాణాల ముందు సీసీటీవీ కెమెరాలను తప్పనిసరిగా అమర్చుకోవాలని, మీ భద్రత, దుకాణాలకు వచ్చే కస్టమర్ల భద్రత చాల ముఖ్యమని,అందువల్ల సీసీటీవీ కెమెరాలను వారం రోజులలో అమర్చుకోవాలని పలు దుకాణాల యజమానులతో పాటు ఫార్మసిస్ట్ గుండు జ్యోతికి, గ్రామీణ వైద్యులు గుండు సుధాకర్ కు నోటీసులు అందజేశారు. వారి వెంట సిబ్బంది యాకేశ్,తదితరులు పాల్గొన్నారు.





## లిటిల్ ఫ్లవర్ లో కృష్ణాష్టమి వేడుకలు

**బాల్కొండ, విశాల భారతి** భీమ్‌గల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 150 మంది చిన్నారులు కృష్ణుడి వేషధారణలో, 200 మంది చిన్నారులు గోపికల వేషధారణలో అలరించారు. చిన్నారులు ప్రదర్శించిన కోలాటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉట్టిని చిన్నారులు, విద్యార్థులు పగలగొట్టి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు కుల మతాలకు అతీతంగా మెలగాలని, శ్రీకృష్ణుడు బోధించిన గీత సారాంశాన్ని అవలోకనం చేసుకొని మంచి మార్గంలో నడవాలని పాఠశాల కరస్పాండెంట్ షఫీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సన, ప్రిన్సిపాల్ రాధాకృష్ణన్ నాయర్,ప్రైమరీ ఇన్చార్జి బిన్ను,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## జయ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**సూర్యాపేట, విశాలభారతి** జయ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జయ బ్లాసమ్స్ చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషధారణలతో వేడుకలకు వన్నెతెచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉట్టి కొట్టడం,కోలాటాలు, నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, తల్లిదండ్రులను విశేషంగా అలరించాయి. కృష్ణుడు, గోపిక వేషధారణలతో వున్న చిన్నారులచే పాఠశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. చిన్నారులు ఆటపాటలతో ఎంతో ఉత్సావాంగా గడిపారు. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ జయావేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ , విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రైస్ మిల్లర్లలో మొదలైన గుబులు

- **నియోజకవర్గంలో అమలవుతున్న రెవెన్యూ రికవరీ యాక్ట్**
- **గడువు పెంచాలని మిల్లర్ల యజమానులు కలెక్టర్, ఎమ్మెల్యేకు వేడుకలు**

**వనపర్తి, విశాల భారతి::** డిఫాల్ట్ మిల్లర్ల విషయంలో కమిషనర్ ఎంత సీరియస్ గా ప్రయత్నించినా కింది స్థాయి అధికారులు సహకరించకపోవడంతో బియ్యం రావడం లేదు. వనపర్తిలో జరుగుతున్న ఘటనలు చూస్తే మిల్లర్లు కమిషనర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్ఆర్ యాక్టు ప్రయోగించి ఆస్తుల జప్తునకు ప్రయత్నిస్తున్నా ఫలించడం లేదని తెలిసింది. గమ్మత్తేమిటంటే డిఫాల్టర్ గా మారిన చాలా మంది మిల్లర్లు తమ పేరు మీద ఉన్న ఆస్తులను ఇతరుల మీదకు ఎప్పుడో బదిలీ చేసినట్లు తెలిసింది. ఆర్ఆర్ యాక్టు ప్రకారం ఆస్తులను రిజిస్ట్రేషన్ శాఖ బదిలీ చేయవద్దనే నిబంధన ఉన్నప్పటికీ, ఇది ఎంతమందికి వర్తింపజేశారనేదే ప్రశ్నగా మారింది. ఇప్పుడున్న పరిస్థితి ప్రకారం పౌరసరఫరాల శాఖ కేటాయించిన వరి ధాన్యంలో ఎక్కువ మొత్తంలో మిల్లర్లు అమ్ముకున్నారనే ప్రచారం జరుగుతున్నది. అదే జరిగితే మిల్లర్ల నుండి సీఎంఆర్ రాబట్టడం పౌరసరఫరాలశాఖకు తలకు మించిన పనే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. శనివారం రెవెన్యూ అధికారులు డిఫాల్ట్ మిల్లర్ల చిట్టతో బయలుదేరారు. డిఫాల్ట్ మిల్లర్ల పై రెవెన్యూ రికవరీ యాక్ట్ అమలు చేసినందుకు వెళ్తే ఆశించినంత ఆదాయ వనరులు లేకపోగా రైస్ మిల్లర్లో ఉండే సామాన్లను జప్తు చేశారు. జప్తు చేసిన మిల్లర్ల వివరాలు వెలగొండ సప్తగిరి ట్రేడర్స్, వెంకటేశ్వర ట్రేడర్స్ కల్వరాల, శ్రీ సప్తగిరి ఇండస్ట్రీస్ వెల్టూర్, శ్రీయ రైస్ మిల్ రాజనగరం, వెంకట సాయి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో తాసిల్దారులు, డిప్యూటీ తాసిల్దార్ రెవెన్యూ రికవరీ యాక్ట్ అమలు చేసేందుకు రంగంలో దిగారు. మిల్లర్లు ప్రభుత్వానికి ఇయ్యాల్సిన ధాన్యాన్ని ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు అంటున్నారు. జప్తి చేసిన సామాన్లను ఆయా పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లో, ఆర్డీవో కార్యాలయంలో సామాన్లను భద్రపరిచినట్లు అధికార తెలిపారు.



## కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ముందస్తు వేడుకలు

■ **ప్రిన్సిపాల్ అనుగొని తిరుపతి గౌడ్**

**సైదాపూర్, విశారభారతి** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తుగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనగొని తిరుపతి గౌడ్ మాట్లాడుతూ హిందూ ఇతిహాసాలలో శ్రీ మహా విష్ణువు ఎనిమిదో అవతారం శ్రీకృష్ణుడి జన్మదినం. కృష్ణ జన్మాష్టమిని కృష్ణాష్టమి, గోకులాష్టమి, అష్టమి రోహిణి అని కూడా పిలుస్తారని శ్రీ కృష్ణుడు దేవకీ వసుదేవులకు శ్రావణ మాసం కృష్ణ పక్షం, అష్టమి తిథిన చెరసాలలో జన్మించాడన్నారు. చాంద్రమానం ప్రకారం శ్రావణ బహుళ అష్టమి తిథి ఇదే రోజు రోహిణీ నక్షత్రం కొద్ది సేపు చంద్రాయుక్తమై ఉంటుందని పాఠశాలల్లో గోకులాష్టమి వేడుకలు ముందస్తుగా శనివారం నిర్వహించుకుంటున్నామని కృష్ణాష్టమి రోజున భక్తులు ఉపవాసం ఉండి శ్రీకృష్ణుడిని పూజిస్తారు. ఈ పండుగను 'ఉట్ల పండుగ', 'ఉట్ల తిరునాళ్లు' అని కూడా పిలుస్తారన్నారు. దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో శ్రీ కృష్ణుడు మానవాళికి దిశానిర్దేశం చేశాడన్నారు. ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుడు నేటి కలియుగానికీ ఆదర్శ మూర్తిగా నిలుస్తున్నాడు. అందుకే ఆయనను అందరూ ఇష్టదైవంగా కొలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ఈ సి సి ఈ డే

**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్ మండలంలోని బాద్గుణ అంగన్వాడి కేంద్రంలో శనివారం ఘనంగా ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ టీ. సౌమ్య మాట్లాడుతూ పిల్లలకు ఏమి కావాలి, తల్లులకు ఏం కావాలి.. ఎలాంటి ఆటలు నేర్పాలో వాటి గురించి తెలియజేశారు. ఫ్రీ ఆక్టివిటీస్ గురించి పిల్లలకు పేపర్ రూపంలో ప్రదర్శించారు. బాలింతలకు, గర్భిణులకు స్త్రీలకు పౌష్టిక ఆహారం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సౌమ్య, ఆయమ్మ సంధ్యారాణి, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఆర్మూర్, విశాల భారతి** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శనివారం నియో లిటిల్ పవర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో చిన్నారులు గోపిక, కృష్ణుడి వేషధారణలు, నృ త్యాలతో ఆకట్టుకున్నాయి. కృష్ణమూర్తి ఎనిమిదవ అవతారంగా అభివర్ణించడం జరిగింది. అలాగే బాలకృష్ణుని ఉంజన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోజూరి అరుణ్ కుమార్, ప్రిన్సిపాల్ రవి కిరణ్, అఖిల, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.






## డాక్టరేట్ పట్టా అందుకున్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్

**ఆర్మూర్, విశాల భారతి** ఆర్మూర్ మాజీ మున్సిపల్ పండిత్ వినీత పవన్ గుంటూరులోని విజ్ఞాన్ యూనివర్సిటీ నందు డాక్టరేట్ పట్టాను సుప్రీంకోర్టు న్యాయమూర్తి పోమిడి గంటమ్ నరసింహం చేతుల మీదుగా శనివారం అందుకున్నారు. పండిత్ వినిత గతంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహించారు. విద్యపై ఉన్న మమకారంతో పి .హెచ్ డి చేయాలని పట్టుదలతో గుంటూరులోని విజ్ఞాన్ యూనివర్సిటీ నందు అడ్మిషన్ తీసుకొని అభ్యసించారు. 2020 లో జరిగిన ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి తొలి ప్రయత్నం లోనే ఆర్మూర్ పురపాలక గ్రేడ్ 2 తొలి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు.



## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**కల్వకుర్తి, విశాల భారతి** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఎస్ పీ ఆర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. గోపిక, శ్రీ కృష్ణుడి వేషధారణలు, నృత్యాలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉట్లు కొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

■ **రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా**

■ **ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ కాకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం**

**ఆర్మూర్, విశాల భారతి** ఎలాంటి షరతులు లేని రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని రైతన్నలు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలో మామిడిపల్లి చౌరస్తాలో 44వ జాతీయ రహదారి పై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా రైతులు పాల్గొని ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికార పార్టీ కాంగ్రెస్ మినహా అన్ని పార్టీలు ప్రజాసంఘాలు, రైతు సంఘాలు పూర్తి మద్దతు తెలిపాయి. చలో ఆర్మూర్ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. ఈ ధర్నాకు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ లో రూ. 49 వేల కోట్లు, జనవరి వచ్చేసరికి రూ.40 వేల కోట్లు, జూలై నాటికిరూ. 31 వేల కోట్లు, చివరికి బడ్జెట్లో ఇచ్చింది కేవలం రూ. 26 వేల కోట్లు, రూ. 17 వేల కోట్లు రుణమాఫీ అయింది అని అన్నారు. రూ. 7500 కోట్లు అని తెలిపారు. రూ. 41.78 లక్షల మంది రైతులు ఉంటే 22 లక్షల మందికి రుణమాఫీ అయింది అని తెలిపారు. నిజామాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్మూర్ గడ్డ ఉద్యమాల గడ్డ అని గుర్తు చేశారు. ఏ ఉద్యమం మొదలైన ఆర్మూర్ నుంచి మొదలవుతుందని తెలిపారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా రూ.7500 తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సూచించారు. లేని పక్షంలో అసెంబ్లీలను ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యకారచరణ కమిటీ, రైతు సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలు, కొత్తచట్టాలపై సైబర్ అవగాహన కార్యక్రమం

**బెల్లంపల్లి, విశాల భారతి** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఉత్తర్వుల మేరకు డీసీపీ మంచిర్యాల్ అదేశానుసారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో, బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్, పరిధిలోని సెంట్ మేరీ హై స్కూల్ బెల్లంపల్లి నందు గంజాయి, మాదక ద్రవ్యాల వాడకం, వాటి వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏ.సి.పి బెల్లంపల్లి సీ ఐ, బెల్లంపల్లి రూరల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.సి.పి విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ..గంజాయి తదితర మాదక ద్రవ్యాలపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని, గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఉండాలని వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసు కొనవద్దని తెలిపారు. ఇటీవల యాంటీ డ్రగ్స్ అనే అంశం పై నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ చేసారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఏ.సి.పి రవికుమార్ బెల్లంపల్లి ఆఫ్ జల్లుద్దీన్ బెల్లంపల్లి రూరల్ , కాలేజీ ప్రిన్సిపాల్ విద్యార్థిని, విద్యార్థులు బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ ఐ, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

■ **ఎస్సై జన్ను ఆరోగ్యం**

**సైదాపూర్, విశాల భారతి** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం తెలిపారు. మండలంలోని లస్మన్నపల్లి గ్రామ సమీపంలో పక్కా సమాచారం మేరకు సైదాపూర్ పోలీసులు 5 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. బొమ్మలరామారం మండల యాదాద్రి జిల్లా పిల్లిగుల్ల తండా గ్రామానికి చెందిన పాండు పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు.

## గెస్ట్ లెక్చరర్ల సర్వీసు రెన్యువల్ చేయాలి

**ధర్పల్లి విశాల భారతి:** ప్రభుత్వ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్స్ ను రెన్యువల్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని లెక్చరర్స్ ప్రభుత్వాన్ని విఘ్నప్తి చేసారు. రెన్యువల్ తేదీ గత నెల జులై 31 వరకు ఉన్నందున, మళ్లి రెన్యువల్ చేయాలని లేకపోతే గెస్ట్ లెక్చరర్స్ ఇబ్బందులు పడుతూ దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారని, గెస్ట్ లెక్చరర్స్ కి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్ల సంఘం నిజామాబాద్ జిల్లా అద్యక్షులు మామిడి విట్టల్ తెలిపారు.





## సన్ సైన్స్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు

**ధర్పల్లి విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలోని సన్ సైన్స్ స్కూల్లో కృష్ణ అష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మహేందర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తమ స్కూల్ లో కృష్ణుని, గోపికమ్మల వేషధారణ విద్యార్థులకు వేయించి ఉట్టి కొట్టడం జరిగిందని, అలాగే పిల్లలకు పండగల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇంజపూరం మహేందర్,సుమలత,శిరీష, దివ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

**సూర్యాపేట, విశాల భారతి** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు అక్రిడిటేషన్లు హెల్త్ కార్డుల విషయంలో టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రత్యేక దృష్టిసారించింది. జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తుందని టి యు డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ చెప్పారు. సెప్టెంబర్ ఒకటవ తారీఖున సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే టియుడబ్ల్యూ ఐజెయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశ ఏర్పాట్లను పర్యవేక్షించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో 70 శాతం పైగా జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్న తమ యూనియన్ దేశంలో 25 రాష్ట్రాల్లో నిర్మాణాత్మక సంఘంగా పటిష్టంగా ఉందన్నారు. జర్నలిస్టుల పక్షాన సమరశీల పోరాటాలు నిర్వహించి పోరాడటంలో, అనేక సమస్యలు పరిష్కరించడంలో ముందున్నామని స్పష్టం చేశారు. సెప్టెంబర్ ఒకటో తారీఖున జరిగే యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు ఒక విధి విధానాలు రూపొందించి, రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి సమస్యల పరిష్కారం కొరకు ముందుకు తీసుకెళ్తామని వివరించారు. జర్నలిస్టుల సమస్యలైన ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు , అక్రిడిటేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వాటిని పరిష్కరించే దిశగా ఈ కార్యవర్గ సమావేశంలో చర్చకు తీసుకొస్తామని వెల్లడించారు. ఈ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఐజేయు జాతీయ అధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి తోపాటు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, ఐ జే యు జాతీయ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు కే సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు నగునూరి శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, ప్రెస్ కౌన్సిల్ మాజీ సభ్యులు మాజీద్, తదితరులు హాజరవుతారని వివరించారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశ ఏర్పాట్లు సూర్యాపేట జిల్లా కమిటీ విస్తృతంగా చేస్తున్నారని, వారిని అభినందిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా సూర్యాపేటకు విచ్చేసిన రామ్ నారాయణ ను జిల్లా కమిటీ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బత్తుల మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయకుమార్, జిల్లా ప్రెస్ క్లబ్ కోశాధికారి తల్లాడ చందన్, సీనియర్ జర్నలిస్టులు పులుసు నాగరాజు, గుడిపూడి రామకృష్ణ, శ్యామ్ గౌడ్, నరేందర్, బిగ్ టీవీ రామకృష్ణ, నాగరాజు, వెంకటేష్ తండు, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 'వ్యకాస ' రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

■ **వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు**

**సూర్యాపేట, విశాల భారతి** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆగష్టు 26,27,28 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని, ఈ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. వ్యవసాయ కుటుంబాలను ఆదుకోవడం కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న నేటికీ ఎన్నికల వాగ్దానం అమలుకు నోచుకోలేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇల్లు లేని వ్యవసాయ కార్మిక పేదలందరికీ ఇంటి స్థలము ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాడని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో ఇంటి స్థలములేని లక్షలాది మంది పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే గుడిసెలు తొలగించి వారిపైన తప్పుడు కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని ఆ విధానాన్ని వెంటనే విడనాడి అర్హత కలిగిన పేదలందరికీ పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని అలాగే పేదలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వేతన జీవోను సవరించి రోజు కూలి 600 రూపాయలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలు నమ్మి వ్యవసాయ పేదలంతా కాంగ్రెస్ కు ఓటు వేశారని కానీ నేటికీ ఆ జీవోను సవరించలేదు అన్నారు. కొత్త జీవోను తీసుకువచ్చి వెంటనే కొత్త వేతన జీవోను అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పెత్తందారులకు కాంట్రాక్టర్లకు బడ్జెట్లో పెద్దపీట వేసి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న వ్యవసాయ కార్మిక రంగాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా విస్మరించడం జరిగిందని, ఉపాధి హామీ చట్టానికి రెండున్నర లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా నామమాత్రం కేటాయింపులతో చేతులు దులుపుకున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై దేశవ్యాప్త ఉద్యమాలకు వ్యవసాయ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించటానికి వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కార్యకర్తలకు, మరింత అవగాహన పెంచడం కోసం ఈనెల 26, 27,28 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతుల్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్ల మేకల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు ఈదయ్య బాబు, ఉయ్యాల పారిజాత, తీగల లింగయ్య, గుంజ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'సరిపోదా శనివారం' ప్రీ రిలీజ్ వేడుక



నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం' చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మించారు. ఆగస్ట్ 29, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ క్రమంలో ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. ఇప్పటికే పోస్టర్లు, గ్లింప్సెస్, సాంగ్స్, టీజర్, ట్రైలర్ సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తున్నాయి. తాజాగా పలు ప్రాంతాల్లో చిత్ర యూనిట్ చేసిన ప్రమోషన్ కు అనూహ్య స్పందన వచ్చింది. ఈనెల 29న సినిమా విడుదలకాబోతుంది. అందులో భాగంగా శనివారంనాడు రాత్రి 'సరిపోదా శనివారం' ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్ లోని నోవాటెల్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సరిమప.. ప్రమోషనల్ సాంగ్ కూడా విడుదలైంది. ఈ వేడుకలో దేవకట్టా, శ్రీకాంత్, సుధాకర్ చెరుకూరి, శైలేష్ కొలను, ప్రశాంత్ వర్మ, ఎస్.జె. సూర్య, ప్రియాంక అరుణ్ మోహన్, కెమెరామెన్ మురళీ, సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, అందరికీ థ్యాంక్స్. ఈరోజు వచ్చిన దర్శకులకు నాతో కనెక్షన్ వుంది. త్వరలో తెలుస్తుంది మీకు. సినిమా గురించి చాలా చెప్పేశాను. టీజర్, ట్రైలర్ ఏది రిలీజ్ చేసినా అందరూ ఓన్ చేసుకుని ఆదరించారు. ట్రైలర్ లో చిన్నగా అరిశాను. ఈనెల 29న అందరూ అంతరేంజ్ లో సక్సెస్ ఇవ్వాలి. వివేక్ ఏమి తీశాడో 29న మీకే తెలుస్తుంది. వివేక్ శివతాండవం ఈ సినిమాలో చూపించాడు. ఇది వివేక్ కు మైల్ స్టోన్ లా వుంటుంది. మా కష్టాన్ని చూసి మీరు ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నా. జేక్స్ నా ఫ్యాన్. టెన్షన్ వున్నప్పుడు జేక్స్ ఆర్.ఆర్. ఇంటే రిలీఫ్ గా వుంది. సినిమాటో గ్రాఫర్ మురళీ గారు చాలా కేర్ తీసుకుని టేక్ ఎన్ని అయినా కాంప్రమైజ్ కాలేదు. ఇక ఎడిటింగ్ చాలా అద్భుతంగా చేశాడు. ఈ సినిమాలో సోకుల పాలెం సెట్ అనేది రియల్ లొకేషన్ లా ఆర్ట్ డైరెక్టర్ చేశాడు. మా నిర్మాత దానయ్యగారు ఏ సినిమాకూ కథ తెలీయదు. లొకేషన్ కు వచ్చి అన్నీ మీరే చూసుకోండని అంటారు. కానీ ఆయనకు అద్రుష్టం వుంది. అందుకే సరిపోదా శనివారం, ఓజీ లాంటి కథలు ఆయన్ను వెతుక్కుంటూ వస్తాయి. వివేక్ తో పనిచేయాలంటే టీమ్ చాలా కష్టపడాలి. ఈ సినిమా సక్సెస్ లో అందరికి భాగం వుంది. ఎగ్జిబిటర్లు, పంపిణీదారులకు చెప్పాలంటే, కలిసివస్తే కాలం వస్తే నడిచివచ్చే సినిమా వస్తుందంటారు.. అలాంటి సినిమా సరిపోదా శనివారం. సాయికుమార్ గారు నాకు ఫాదర్ గా చేశారు. కానీ బాబాయ్ లా అనిపిస్తారు. ఆయనతో నటించడం పాజిటివ్ వైబ్రేషన్ వస్తాయి. అభిరామి, అతిది తదితరులు చక్కగా నటించారు. అలీ ఇందులో భాగం అయ్యారు. ప్రియాంక ను ఆఫ్ స్క్రీన్ లో ప్రేమలో పడతారు. ఈ సినిమా లో సూర్య, చారు పాత్రలను దర్శకుడు వివేక్ చక్కగా డీల్ చేశాడు. ఇక ఎస్.జె. సూర్య పాత్రకు మంచి పేరు వస్తుంది. దయా పాత్రకు ఆయనే సరియైన నటుడు. ఆగస్టు 29న పోతారు. అందరూ పోతారు. అందరూ థియేటర్ కు పోతారు. 29న సరిపోదా శనివారం చూస్తారు. చిత్ర నిర్మాత డివివి దానయ్య మాట్లాడుతూ, సరిపోదా శనివారం బ్లాక్ బస్టర్ అవుతుంది. నానిగారు కథల ఎంపికలో బెస్ట్. కథ నచ్చితే కొత్త దర్శకుడయినా అవకాశం ఇస్తారు. నానితో సినిమా చేస్తే నిర్మాతకు టెన్షన్ వుండదు. అన్నీ ఆయనే చూసుకుంటారు. చాలా హార్డ్ వర్క్ చేస్తాడు నాని. అదేవిధంగా ప్రమోషన్ కూడా బాగా చేస్తున్నారు. నాని ఇంకా పెద్ద స్థాయికి చేరుకోవాలి. ఇక ఎస్.జె. సూర్య నటనలో ఇరగదీశారనే చెప్పాలి. నా తర్వాత సినిమాలో కూడా ఆయనే చేయాలని కోరుకుంటున్నా. ప్రియాంక అద్భుతంగా నటించారు. అభిరామిగారు ఈ సినిమాలో తల్లిగా చేశారు. దర్శకుడు ఏడాదిపాటు కథ రాశారు. ఇప్పుడు పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా వున్నారు. వివేక్ సినిమా అంటే అంటే సుందరానికి లాంటిది తీస్తాడేమోనని అనుకున్నాను. కానీ మంచి సినిమా తీశాడు. పెద్ద దర్శకుడు కోవలో చేరతారు. సంగీతం దర్శకుడు జేక్స్ బిజోయ్ రీరికార్డింగ్ బాగా చేశాడు. ఈ సినిమా విడుదలయ్యాక సక్సెస్ మీట్ లో కలుద్దామని అన్నారు.

కమల్ హాసన్ కు చెందిన RKFI & సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, శివకార్తికేయన్, రాజ్‌కుమార్ పెరియసామిల అమరన్ తెలుగు థియేట్రికల్ హక్కులను సుధాకర్ రెడ్డి, నిఖిత రెడ్డి యొక్క శ్రేష్ఠ్ మూవీస్ పొందారు. ప్రిన్స్ శివకార్తికేయన్ ద్విబాషా యాక్షన్ చిత్రం అమరన్. ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియసామి రచన, దర్శకత్వం వహించారు, ఉలగనాయగన్ కమల్ హాసన్, Mr. R. మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ తో కలిసి నిర్మిస్తున్నారు. ఈ దీపావళి అక్టోబర్ 31న చిత్రం థియేటర్‌లలో విడుదలకు సిద్ధంగా ఉంది. కాగా, హీరో నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి, అతని సోదరి నిఖితారెడ్డి ఈ సినిమా ఏపీ, టీఎస్‌ల థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో శ్రేష్ట్ మూవీస్ బ్యానర్ ద్వారా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సెన్సేషనల్ హిట్ విక్రమ్ తర్వాత కమల్ హాసన్ ప్రొడక్షన్ హౌస్‌తో శ్రేష్ట్ మూవీస్‌కి ఇది రెండవ చిత్రం కావడం విశేషం. విక్రమ్ చిత్రం సమయంలో చేసిన ప్రమోషన్లు, భారీ విడుదల కోసం సుధాకర్ రెడ్డి చేసిన ప్రయత్నాన్ని కమల్ హాసన్ తన సంతృప్తిని వ్యక్తం చేశారు. శ్రేష్ట్ మూవీస్ ఇక్కడ విడుదల చేయడంతో తన చిత్రం అమరన్ మరింతగా విజయపథంలోకి వెళ్ళనున్నదనే నమ్మకాన్ని కమల్ హాసన్ వ్యక్తం చేశారు. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న అమరన్‌లో శివకార్తికేయన్ మునుపెన్నడూ చూడని సరి కొత్త గెటప్ లో కనిపించనున్నారు. ఆయన సరసన సాయి పల్లవి కథానాయికగా నటిస్తోంది.




# శ్రేష్ఠ్ మూవీస్‌కు అమరన్ తెలుగు థియేట్రికల్ రైట్స్



# "బంపర్" ట్రైలర్ రిలీజ్

తమిళంలో 2023న విడుదలై విజయవంతమైన బంపర్ సినిమా తెలుగులో రాబోతుంది. బంపర్ అనే టైటిల్ కేరళ లాటరీ నేపథ్యంగా రూపొందింది. బంపర్ చిత్రంలో వెట్రి, శివాని నారాయణన్ ప్రధాన పాత్రలు పోషించగా, హరీష్ పేరడి, జి. పి. ముత్తు, తంగదురై, కవితా భారతి సహాయక పాత్రలు పోషించారు. M. సెల్వకుమార్ రచన, దర్శకత్వం వహించబడిన ఈ చిత్రం థ్రిల్లర్ తో కూడిన ఎంటర్ టైన్ మెంట్ చిత్రంగా పేరుతెచ్చుకుంది. ఈ చిత్రం తెలుగు ట్రైలర్ ఆవిష్కరణ, టీజర్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో చిత్ర యూనిట్ ఘనంగా నిర్వహించింది. ఈ చిత్ర ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. స్నేహితులతో కలిసి అయ్యప్పమాల వేసుకుని కేరళ వెళ్ళిన ఓ యువకుడికి అక్కడ కొన్న లాటరీ టిక్కెట్ కు ప్రైజ్ మనీ వస్తుంది. దాన్ని చేజిక్కించుకునేందుకు అతను పడ్డ కష్టాలు, స్నేహితులతో ఇబ్బందులు అనేవి ఎంటర్ టైన్ మెంట్ లో చూపిస్తూ ఓ థ్రిల్లర్ అంశాన్ని జోడించిన ఈ చిత్ర ట్రైలర్ ఆద్యంతం ఆసక్తి రేపుతూ ప్రేక్షకులను ఆకర్షించింది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ నెలలో తెలుగులో విడుదల చేయనున్నామని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ సినిమా తమిళంలో మంచి విజయాన్ని సాధించిందనీ, తెలుగులో కూడా ఆదరణ పొందుతుందనే విశ్వాసాన్ని నటీనటులు వ్యక్తం చేశారు.




# 'జనక అయితే గనక' యుఎస్ఏ రైట్స్

దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతోన్న సినిమా 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. వెర్సటైల్ యాక్టర్ సుహాస్ హీరోగా నటించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరక్ట్ చేశారు. సెప్టెంబర్ 7న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. సంగీర్తన హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమా ఫైనల్ వెర్షన్‌ని చూసిన సుహాస్, యుఎస్ఏ హక్కులను సొంతం చేసుకున్నారు. సుహాస్ మాట్లాడుతూ ''ఫైనల్ వెర్షన్ చూశాను. చాలా బాగా నచ్చింది. వెంటనే యుఎస్ఏ హక్కులను తీసుకున్నాను. పక్కా ఎంటర్‌టైనింగ్ సినిమా అవుతుంది. ప్రతి దానికీ లెక్కలు చెప్పే మిడిల్ క్లాస్ అబ్బాయిగా ఈ సినిమాలో కనిపిస్తాను. తప్పకుండా ప్రేక్షకులు పడీ పడీ నవ్వుకుంటారు. మా డైరక్టర్ చాలా మంచి సినిమా చేశారు. దిల్‌రాజు గారు సపోర్ట్ చేసిన తీరు మర్చిపోలేం'' అని అన్నారు.

# మంచి కంటెంట్‌తో వస్తే ఎంత పెద్ద విజయాన్ని అందిస్తారో ఆడియెన్స్ మరోసారి నిరూపించారు



నార్నే నితిన్, నయన్ సారికలు హీరో హీరోయిన్లు GA2 పిక్చర్స్ బ్యానర్‌లో అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడు నిర్మాతలుగా వచ్చిన చిత్రం 'ఆయ్'. ఈ సినిమాకు అంజి కే మణిపుత్ర దర్శకత్వం వహించారు. ఆగస్ట్ 15న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేశారు. ఈ మూవీకి ఆడియెన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంటున్న ఈ తరుణంలో చిత్రయూనిట్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో.. నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ.. '110 స్క్రీన్‌లతో మొదలై.. 382 స్క్రీన్‌లకు వెళ్లింది. యూఎస్‌లో 27 స్క్రీన్లతో మొదలై 86 వరకు వెళ్లింది. మంచి కంటెంట్ తో సినిమా వస్తే.. మౌత్ టాక్ బాగుంటే.. సినిమా ఏ రేంజ్ వరకు వెళ్తుందో, ఆడియెన్స్ ఎంతగా ఆదరిస్తారో ఆయ్ నిరూపించింది. మీడియా ఎంతగానో సపోర్ట్ చేసింది. 11 కోట్ల గ్రాస్‌కి పైగా కలెక్ట్ చేసింది. ఇప్పటికీ 60, 70 శాతం ఆక్యుపెన్సీ కనిపిస్తోంది. గీతా ఆర్ట్స్ నుంచి వచ్చే సినిమాలను జనాలు ఆదరిస్తుంటారు. ఈ సినిమా ప్రయాణంలో నాకు సపోర్టివ్‌గా నిలిచిన టీంకు, ఎస్ కే ఎన్‌కు థాంక్స్. నితిన్ గారు లక్కీ స్టార్. కంటెంట్ ఉన్న చిత్రాలను ఎంచుకుంటూ విజయాలు అందుకుంటున్నారు. కథ చెప్పగానే వెంటనే ఓకే చేశారు. కథల మీద ఆయనకు మంచి జడ్జ్మెంట్ ఉంది. నితిన్ నుంచి భవిష్యత్తులోనూ ఫ్లాప్ సినిమా రాదని అనిపిస్తుంది. మా డీఓపీని చాలా కష్టపెట్టాం. ఎండాకాలంలో తీసినా.. వర్షకాలంలో సినిమా తీసినట్టుగా ఉండాలని చెప్పాం. మేం ఏం ఆశించామో దాని కంటే గొప్ప విజువల్స్ ఇచ్చారు. రామ్ మిర్యాల, అజయ్ అద్భుతమైన సంగీతాన్ని, ఆర్ఆర్‌లను ఇచ్చారు. అంజి ఇండస్ట్రీకి వచ్చి 12 ఏళ్లు అవుతోంది. అంజి మన మూలాల్ని మర్చిపోలేదు. అందుకే అద్భుతమైన సినిమాను తీశాడు. మళ్లీ మా బ్యానర్‌లోనే అంజి సినిమా చేస్తున్నాడు. సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు. దర్శకుడు అంజి కే మణిపుత్ర మాట్లాడుతూ.. 'ఆయ్ చిత్రాన్ని ఇంత బాగా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్. పెద్ద సినిమాల మధ్యను వస్తుండటంతో కాస్త భయపడ్డాను. కానీ లాంగ్ వీకెండ్ కలిసి వస్తుందని అల్లు అరవింద్ గారు, బన్నీ వాస్ గారు తీసుకున్న నిర్ణయమే సరైందని అర్థమైంది. చిన్న చిత్రమే అయినా పెద్ద సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్. ఫ్రెండ్స్‌తో వచ్చినా, పేరెంట్స్‌తో వచ్చినా సినిమా చూసి భుజం మీద చేయి వేసుకుంటూ వెళ్తారు. ఎస్ కే ఎన్ గారు మా సినిమాకు చాలా సపోర్టివ్‌గా నిలిచారు. సినిమాను చూడని వాళ్లంతా ఇంకా చూడండి. యూఎస్‌లోనూ మా చిత్రానికి మంచి ఆదరణ లభిస్తోంది. ఇది పక్కా థియేటర్లో చూసి ఎంజాయ్ చేయాల్సిన సినిమా' అని అన్నారు.



# సిద్ధార్థ్ మల్హోత్రతో శ్రీలీల రొమాన్స్!

ఒకానొక దశలో శ్రీలీల నటించిన సినిమా శుక్రవారానికి ఒకటి విడుదలయ్యేది. అసలు ఈ అమ్మాయి ఇన్ని సినిమాలకు డేట్స్ ఎలా ఇస్తుంది? అనే విషయంపై ఫిల్మ్ వర్గాల్లో చర్చలు ఓ రేంజ్‌లో జరిగాయి. అయితే.. అన్ని సినిమాలు చేసినా విజయాలు మాత్రం అరాకొరే. ధమాకా, భగవంత్ కేసరి సినిమాలు మినహాయిస్తే చెప్పుకోదగ్గ విజయాలు ఈ ముద్దుగుమ్మకు రాలేదనే చెప్పాలి. అందుకే.. రాశి కంటే వాసి ముఖ్యమని భావిస్తున్నది శ్రీలీల. అవకాశాలు వస్తున్నా ఆచితూచి నిర్ణయాలు తీసుకునే పనిలో ఉంది. తాజాగా ఓ అగ్ర హీరో సినిమాలో ఐటమ్ సాంగ్ కోసం శ్రీలీలను కలిస్తే సున్నితంగా తిరస్కరించిందని ఫిల్మ్ వర్గాల టాక్. ఇదిలావుంటే.. ప్రస్తుతం శ్రీలీల చేస్తున్న సినిమాలు ఉస్తాద్ భగత్‌సింగ్, ఆర్‌టీ 75.బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ డెబ్యూ మూవీలో కూడా శ్రీలీల పేరే ఎక్కువ వినిపిస్తున్నది. ఇదిలావుంటే.. బాలీవుడ్‌లో సిద్ధార్థ్ మల్హోత్ర కథానాయకుడిగా నటిస్తున్న 'మిట్టి' చిత్రంలో శ్రీలీల ఓ కీలక పాత్ర పోషించనుందని బాలీవుడ్ మీడియాలో కథనాలు ప్రసారమవుతున్నాయి. కథాగమనంలో తన పాత్ర కీలకంగా ఉండటంతో శ్రీలీల ఈ సినిమాకు వెంటనే అంగీకరించిందని తెలిసింది. అక్టోబర్‌లో ఈ సినిమా ప్రారంభం కానున్నదట. వీటితోపాటు తమిళంలో కూడా రెండు సినిమాలకు ఈ అందాలభామ సంకతం చేసినట్టు తెలుస్తున్నది. ఏది ఏమైనా.. దూకుడు తగ్గించి, ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్న ఈ తెలుగమ్మాయికి ఇకనైనా విజయాలు పలకరిస్తాయో లేదో చూడాలి.

# 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' కోసం ఇండస్ట్రీ అంతా ఫ్యామిలీలా నిలబడి సపోర్ట్ చేసింది

తబితా సుకుమార్



విలక్షణ నటుడు రావు రమేష్ కథానాయకుడిగా నటించిన సినిమా 'మారుతీ నగర్ సుబ్రమణ్యం'. ఈ చిత్రానికి లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. క్రియేటివ్ జీనియస్ సుకుమార్ సతీమణి తబితా సుకుమార్ సమర్పణలో పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై రూపొందిన చిత్రానికి బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మాతలుగా వ్యవహరించారు. రావు రమేష్, ఇంద్రజ, అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్ వంటి వారు నటించిన ఈ చిత్రం ఆగస్ట్ 23న విడుదలైంది. సినిమాకు మీడియా నుంచి మంచి రివ్యూలు, ఆడియెన్స్ నుంచి మంచి మౌత్ టాక్ రావడంతో యూనిట్ అంతా సక్సెస్ సెలెబ్రేషన్స్‌ను చేసుకుంది. ఈ క్రమంలో శనివారం నిర్వహించిన థాంక్స్ మీట్ ఈవెంట్ లో.. తబితా సుకుమార్ మాట్లాడుతూ.. 'చంద్రబోస్ గారు మా కోసం పాటను రాశారు. అంత మంచి పాటను రాసిన ఆయనకు థాంక్స్. 'పుష్ప' షూటింగ్‌లో బిజీగా ఉండి కూడా మా సినిమాకు వాయిస్ ఓవర్ ఇచ్చిన మా ఆయన సుకుమార్ గారికి థాంక్స్. నన్ను నమ్మి, నాకు సపోర్ట్‌గా నిలిచిన సుకుమార్ గారికి థాంక్స్. మొదట్లో ఈ సినిమాకు కేవలం సపోర్ట్ చేద్దామని అనుకున్నాను. ఈ మూవీని ప్రజెంట్ చేద్దామనే ఆలోచన అయితే లేదు. కానీ ఈ మూవీని చూసిన తరువాత ఇలాంటి ప్రాజెక్ట్ జనాల్లోకి బాగా వెళ్లాలని అనుకున్నా. నేను మూవీని చూసి ఎంత ఎంజాయ్ చేశాను.. ఎంత నవ్వుకున్నాను.. ఎంత సంతోషించానో.. జనాలు కూడా అదే ఫీల్ అవ్వాలని అనుకున్నాను. అందుకే ఈ మూవీని ప్రజెంట్ చేసేందుకు ముందుకు వచ్చాను. రామ్ చరణ్ గారితో ట్రైలర్ లాంచ్ చేయించండి అని ఉపాసన గారికి మెసెజ్ పెట్టాను. నేను ఫస్ట్ టైం ప్రజెంట్ చేస్తున్నా.. ట్రైలర్ చూడండి అని నా ఇండస్ట్రీ ఫ్రెండ్స్ అందరికీ చెప్పాను. సమంత, స్వప్నా దత్, రష్మిక, నవీన్ పొలిశెట్టి వంటి వారు ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. ఇండస్ట్రీ అంతా ఫ్యామిలీలా మాకు సపోర్ట్‌గా నిలిబడింది. ఈ సినిమాలోని కంటెంట్ అందరికీ రీచ్ అవ్వాలని ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించాలని అనుకున్నాను. పుష్ప క్లైమాక్స్ షూట్ లో ఎంత బిజీగా ఉన్నా, ఎంత అలసిపోయి ఉన్నా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చారు. ఆయన రావడం వల్లే సినిమాకు ఇంత క్రేజ్ వచ్చింది. మైత్రీ శశి గారు ముందుకు వచ్చి మాకు సపోర్ట్‌గా నిలిచారు. హరి, శశి, రవి, అశోక్, శ్రీనివాస్, వేమ ఇలా అందరూ నాకు ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. మా సినిమాకు వస్తున్న ఫలితాన్ని చూస్తే నాకు ఎంతో ఆనందంగా ఉంది. నేను ఏం ఊహించానో అదే నిజమైంది. నా జడ్జ్మెంట్ కరెక్ట్ అని చెప్పిన ఆడియెన్స్ అందరికీ థాంక్స్. కంటెంట్ బాగుంటే సినిమాను ఆదరిస్తామని ప్రేక్షకులు మరోసారి నిరూపించారు. థియేటర్లో మా సినిమాను చూసి ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఓటీటీలో వస్తుంది కదా అని ఎదురుచూడకండి. థియేటర్లో మా సినిమాను చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు. డైరెక్టర్ లక్ష్మణ్ కార్య మాట్లాడుతూ.. 'మా చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. టికెట్లు సేల్ అవుతున్నాయి.. షోలు హౌస్ ఫుల్ అవుతున్నాయి.. మా సినిమాను ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తుంటే మా కడుపులు నిండినట్టుగా అనిపిస్తోంది. మౌత్ టాక్‌తో ఈ మూవీ ముందుకు వెళ్తుందని మాకు తెలుసు. ఫ్యామిలీ అంతా వచ్చి హాయిగా నవ్వుకుని వెళ్లేలా సినిమా ఉంటుంది. ఇంత మంచి విజయాన్ని అందించిన ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.